Regd No. H 45 1925 Estd
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 193
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శుక్రవారం
19—8—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ;

D/ 19. 8 55
100795

పోర్చుగీస్ వన్యమృగాలు!

హాంకాంగ్, ఆగస్టు 18 గోవా సరిహద్దులో జరుగుతున్న సంఘటనలు, పోర్చుగీసుల కిరాతకచర్యలవల్ల చైనీస్ గ్రామస్థులు తీవ్ర నిరసన తెలిపారు

నిరాయుధులు శాంతి స్వభావులైన భారత సత్యాగ్రహులపై పోర్చుగీస్ సామ్రాజ్యవాదులు జరిపే కాల్పుల వెనుకనుండి కాపువడే పీడ్సు చైనీ భూభాగంలోకి వచ్చినట్లు పోర్చుగీసుల చర్యలు ఉద్రిక్తతను హెచ్చిస్తున్నవని భారత ప్రభుత్వం గోవానమస్యలో జయాన్ని పొందగలదని మరోపత్రిక పేర్కొన్నది (యు పి ఐ)

భారతదేశంనుండి తుదిసహాయానికై గోవాప్రజల ఆక్రందనలు

సత్యాగ్రహులముందునిలచి తుపాకిగుండ్ల ఎదుర్కొనుటకు వేలాది గోవన్ల సంసిద్ధత

కాంగ్రెస్ అనుబంధ కమిటీల ఎన్నికకు పి.సి.సి. సమావేశం

ఆజంజాహిమిల్లు కార్మికసంఘ అధ్యక్ష ఎన్నిక సందర్భంలో తీసుకొనబడిన చర్యలకు కార్యవర్గ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 18

ఎన్నికల ట్రిబ్యూనల్, ఎన్నికల కమిటి, స్క్రూటిని కమిటి, సివిక్ బోర్డు మొదలగువాటిని ఎన్నుకొనుటకై సెప్టెంబర్ 24, 25 తేదీలలో పి. సి. సి సమావేశాన్ని జరుపుటకు శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతన సమావేశమైన పి సి సి కార్యవర్గం నేడు నిర్ణయాన్ని తీసుకొన్నది

వరంగల్ ఆజంజాహి మిల్లువర్కర్ల సంఘ అధ్యక్ష ఎన్నికల సంబంధంలో శ్రీ చంద్రమౌళీశ్వరరావు మరొకంద్రపై విచారణలో చర్యతీసుకొనవలసి వచ్చినదో అధ్యక్షులు నరసింగరావు గారు సమావేశ ప్రారంభంలో వివరించారు

సస్పెండు చేయబడిన సభ్యుడు శ్రీచంద్రమౌళీశ్వరరావు ఆకస్మికమైపోట్టు ఇచ్చిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నుండి సంజాయిషీ కోరగా సమాధానాలు అందినవి.

నేటి కార్యవర్గసమావేశానికిముఖ్యమంత్రి కాసు కృష్ణారావు కాన్యూ మంత్రి కొండా వెంకటరంగారెడ్డి అన్నారావు గణముఖ, మహబూద్దీన్ అహమద్ ఖాన్ ఎం. నారాయణరెడ్డి, వి. కేశవరెడ్డి, మహదేవప్ప రాంపూర్, కె నీలయ్య గౌడ, ఎస్. యు ప్రభు, విశ్వంభర్ రావు హరాల్కర్, కె వెంకట్రావు మొదలగువారు హాజరయినారు వీరంతా కార్యవర్గసభ్యులు ఇక హాజరయిన ప్రత్యేక ఆహ్వానితులు- వినాయకరావు, ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, వ్యవసాయ మంత్రి, వి హనుమంతరావు, నరసింగలక్ష్మీబాయి అరిగె రామస్వామి, కె విఠల్ రావు, శంకర్ దేవ్ [ఉపమంత్రులు] నరోత్తమరెడ్డి, వి. గోపాల్ రెడ్డి, ఎస్ రామచంద్రారెడ్డి, కె అచ్యుతరెడ్డి, బాలదేవ నాయక్, జె రాంరెడ్డి, కె లక్ష్మారెడ్డి, ముకుందదాస్ మిలానీ, అహమదుల్లా ఖాదరి, మహమద్ లీ మూసవీలు.

ఈ సమావేశంలో ఆజంజాహిమిల్లు కార్మికసంఘ అధ్యక్ష ఎన్నికల సవరణలో తీసుకొనబడిన చర్య భవిష్యత్తులో తీసుకొనబడిన చర్యలు సరిచేయబడినవి: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యాలయాన్ని మరో వోటికి మార్చేవిషయం వచ్చే కార్యవర్గ సమావేశంలో చర్చించడానికి నిర్ణయించబడినది. [ఎ ఎన్. ఎస్]

ప్రెస్ కమిషన్ నివేదికపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

లోకసభలో ప్రెస్ కమిషన్ నివేదికపై నేడుజరుగవలసిన చర్చ జరుగలేదు కంపెనీబిల్లుపై సాధారణచర్చ నేటితో పూర్తి అయినది దీనికి ఆర్థిక మంత్రి లేదు సమాధాన మివ్వడానికి రేపు ప్రెస్ కమిషన్ నివేదికపై చర్చ ప్రారంభం కాగలదు

(యు పి ఐ)

శ్రీకుమరయ్య ప్రమాణస్వీకారం

హైకోర్టు నూతన న్యాయమూర్తి

హైదరాబాద్, ఆగస్టు 18

హైకోర్టులో న్యాయమూర్తిగా నియమించబడిన శ్రీ నాంపల్లిక మరయ్య నేడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పతిరావు పాల్గొన్నారు చే ప్రమాణస్వీకారం చేయించబడ్డారు. ప్రధాన న్యాయమూర్తి అస్వస్థులుగా వున్నందున ఆయన యింటివద్దనే ఈ ప్రమాణస్వీకారం జరిగింది.

వెంటి మరియు బార్ పక్షమున న్యాయమూర్తి నయ్యద్ కజర్ హుసేన్ శ్రీ కుమరయ్యకు అభ్యర్థిస్తూ 'నియమించే అధికారులు కేవలం సమర్థతను బట్టి నిర్ణయించినంత కాలం న్యాయపాలన స్వాతంత్ర్యానికి ప్రమాదంలేదు ప్రజాస్వామ్య విజయానికిది అత్యవసరం ఈ నియామకంలో పొరబాటుజరిగితే ఇంతవరకు ఉన్నత స్థాయిలోనున్న న్యాయపరిపాలన తగ్గుముఖం పడుతుంది" అన్నారు

శ్రీ కుమరయ్య సాటిలేనివి, గుణగణాలను కజర్ హుసేన్ ప్రస్తుతించారు

హుయిద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎల్ జగన్ నూతన న్యాయమూర్తికి, హృదయపూర్వక స్వాగతాన్నిస్తూ ఆయన సిటీసివిల్ కోర్టు జడ్జిగా చేసిన కృషిని ప్రశంసించారు

అడ్వొకేట్ నరల్ శ్రీ ఎన్- ఎస్- రాఘవన్ కూడ నూతనన్యాయమూర్తి గుణగణాలను ప్రస్తుతించారు

శ్రీ కుమరయ్య సమాధానమిస్తూ వెంటి మరియు బార్ ఓటరిపై ఒకరు అధారపడవలసివస్తారు తాను లాయర్ గా పనిచేయకున్నా న్యాయాధికారిగా ఉన్నప్పుడు న్యాయపాలనలో లాయర్ల పాత్రముఖ్యమైనదని గుర్తించాలన్నారు ప్రజాస్వామిక దేశంలో శాంతి భద్రతల నిర్వహణ, స్వతంత్ర్య న్యాయపరిపాలన అత్యవసరం అన్నారు పట్టాలను కాననపలు చేసినా కోర్టువాటిని అమలు జరపాలి అందువలన న్యాయనిర్వహణలో న్యాయమూర్తుల పాత్ర ముఖ్యమయినది- అందరి అభిమానాన్ని చూరగొనేవిధంగా తాను పనిచేయగలనని ఆయనన్నారు

జీవిత విశేషాలు

శ్రీ కుమరయ్య కరీంనగర్ జిల్లాయరు శ్రీ ఎస్. నర్సింహులు కుమారుడు కరీంనగర్, వరంగల్లులో మెట్రిక్యులేషన్ వరకు చదువు పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయ్యారు హెచ్ సి ఎస్ పరీక్షలో శ్రేష్ఠులుగా ఉత్తీర్ణులై 1931 జూలై 30 న మునసబ్ మిజిస్ట్రేటుగా నియమించబడిరి. తరువాత ఒకసంవత్సరం శిక్షణకు లండన్ పంపబడిరి 1943 జూన్ 17 న ఆదిలాబాద్ అడిషనల్ జడ్జిగా నియమించబడిరి ఉస్మానాబాద్, మహబూబ్‌నగర్‌లలో జిల్లా జడ్జిగా పనిచేశారు. 1949 అక్టోబరు 28 వ తేదీన నికింద్రాబాద్ జిల్లాసెషన్సు జడ్జిగా నియమించబడిరి, తరువాత నగర సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా నియమితులైరి అనేక ట్రిబ్యూనల్సుకు అధ్యక్షులుగా పనిచేసిరి

ఇండోనేషియాకు ఇండియాచే విమాన బహూకరణ

జకార్తా, ఆగస్టు 18

ఇండోనేషియా పదవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో భారత ప్రభుత్వ పక్షాన ఆదే శానికి హెచ్. టి. 2 టైప్ విమానం బహూకరించబడినది.

ఇండోనేషియాలోని భారత రాయబారి కయిబ్జీ అదేశ అధ్యక్షులు డాక్టర్ సోకర్నోకు పెద్ద సైజు నమోనా విమానాన్ని అందిచ్చారు సాంప్రదాయ ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రభుత్వం గార్డెన్ పార్టీ ఇచ్చిన తర్వాత ఈ విమాన బహూకరణ జరిగినది- (యు పి ఐ)

వినోబా జయంతి

సెప్టెంబరు 4 నుండి 11 వరకు రాష్ట్రమంతటా జరుపనిర్ణయం

హుయిద్రాబాద్, ఆగస్టు 18

భారత దేశంలోని భూదానోద్యమ పిత ఆచార్య వినోబాభావే జన్మదినోత్సవం రాష్ట్ర భూదాన సమితియాజమాన్యంలో సెప్టెంబర్ 4 నుండి 11 వరకు హుయిద్రాబాదు రాష్ట్రంలో జరుపబడును-

శుక్రవారంనాడు సమావేశమైన రాష్ట్ర భూదాన సమితి కార్యవర్గం "భూదాన యజ్ఞసంవత్సరం" రీతిలో ఈ వారోత్సవాలను జరుపుకోవడానికి నిర్ణయించినది- కార్యక్రమంలో జహీరాబాద్ సభలు, భూమిసేకరణ, సంపత్తిదానం, భూదాన సాహిత్య అమ్మకం, పాదయాత్రలు వుండును

రాష్ట్రంలో సంపత్తిదానస్వీకరికి ఒక ప్రణాళికను తయారు చేయవలసిందిగా కార్యవర్గం శ్రీ రాంకిషన్ ఘాల్‌ను నామినేట్ చేసింది శ్రీఘాల్ సంచాలకుడుగా జాతీయోద్యోగి, బాపన్ నాయక్ బ్రిగేడియర్ చౌదరి లతో ఒక ఉపసంఘం ఏర్పాటుచేయబడింది. మరి ముగ్గురు సభ్యుల్ని చేర్చుకోవడానికి ఉపసంఘానికి అధికారం యివ్వబడింది.

భూమివంటిది కృషి మహా కార్యవర్గంచే నమితీంచబడింది ఇట్టికృషి రాష్ట్రమంతటా విస్తృత పరచబడాలని నిర్ణయించబడింది రాష్ట్రంలో సంటిది కృషిని నిర్వహించడానికై శ్రీ కోదండరామరెడ్డి (సంచాలకుడు) లోచన్ దాస్ మదన్, అచ్యుత్ రావు జేశ్ పాండేలతో ఒక ఉప సంఘం ఏర్పాటుచేయబడినది.

హుయిద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో "వినోబాజయంతి" సందర్భంలో భూదాన యజ్ఞసంవత్సరాన్ని నిర్వహించడానికై లోచన్ దాస్ మదన్ [సంచాలకుడు], శాంతి కిషన్ ఘాల్ మేల్కోటే, శ్రీధర్ వామన్ నాయక్

కలకత్తాలోని పోర్చుగీస్ కాన్సులేట్ మాయం

కలకత్తా, ఆగస్టు 18

ఇక్కడ పోర్చుగల్ ప్రభుత్వ గౌరవ ప్రతినిధి డి పె పైరా ఆగస్టు 12 వ తేదీనుండి తన టాలీటాలా గృహంలో కాన్పించడంలేదు ఇతని వయస్సు 60 సంవత్సరాలు ఘోరక బ్రహ్మచారి, కటుంబ సభ్యులు 16 నుండి కలరు వీరంతా కలకత్తా 'ఒకచోట' భద్రంగా ఉన్నారని అయినా వీరు ఉనికిని గూర్చి తాము తెలుపలేకపోతున్నామని పోలీసువారు సూచిస్తున్నారు

ఆగస్టు 13 వ తేదీన ఇక్కడి పోర్చుగీస్ కాన్సులేట్ పైకొందరు విద్యార్థులు ఎగురవేసిన భారతజాతీయ జండా ఇంకా ఎగురుతూనేఉన్నది (యు- పి- ఐ-)

గోవా ప్రజలు సహాయానికై ఆక్రందనలు చేస్తున్నారు: మాతృదేశపు ఒడిలో చేరుటకు, పోర్చుగీస్ ఇనుపపిడికిలి నుండి విముక్తికి భారతదేశం నుండి సహాయానికై చేస్తున్న పిలుపు అందరి హృదయాల కలచివేస్తున్నది.

విముక్తి ఉద్యమాన్ని విరమించవద్దని తాము గూడా తోటి భారతీయ సత్యాగ్రహుల ముందు నిలిచి అనువుల అర్పించగలమని వీరు హామీ ఇస్తున్నారు. వీరిలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న స్వాతంత్ర్య కాంక్ష పోర్చుగీస్ పరిపాలకులకు 'క్విట్ గోవా' నోటీసు ఇచ్చుటకై వేలకొలది గోవనుల సన్నద్ధపరచినది.

బొంబాయి, ఆగస్టు 18

భారతీయులు గోవా విముక్తికై ప్రారంభించిన తమ ప్రజా ఉద్యమాన్ని వాయిదావేయడం లేక ఉపసంహరించడం కూడదని వందలకొలది గోవన్‌లు సందేశాన్ని పంపినారని యూఫీగా తెలుస్తున్నది.

పోర్చుగీస్ పోలీసులు శాంతియుతులూ నిరాయుధులయిన సత్యాగ్రహులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి హింసకోతోస్తుండటాన్ని విమర్శిస్తూ తమ విచారాన్ని తెలుపుతూ గోవనులు భారతదేశం నుండి వచ్చే సత్యాగ్రహుల ఒక్కరిగా చొచ్చివ్వమని వారి న్ముందుగా తాము పోర్చుగీసుల తుపాకిగుండ్లకు బలికాగ అడుగు పోమీ ఇస్తున్నారు.

సహాయానికై గోవా ప్రజలు చేస్తున్న ఆక్రందనలు గోవా సరిహద్దులోకి పురోగమిస్తున్న భారతీయ సత్యాగ్రహులు నైతికస్థాయిని హెచ్చించినవి వీరిలో ఆత్మ విశ్వాసం ధైర్యం పెరుగుతున్నది గోవాలో భారత సత్యాగ్రహుల జట్లు ప్రవేశించగానే వందలమంది గోవన్‌లు వారితోపాటు సత్యాగ్రహాన్ని చేయుటకు ముందుకు రానిర్ణయించుకొన్నారు.

కమ్ స్థావరాల విముక్తికి మన దేశంలో చేరిపోవుటకు గోవన్ ప్రజలలో అంతర్వాహినిగా పెద్ద ఉద్యమం రగులుతున్నది వీరి స్వాతంత్ర్యకాంక్షను అమానుష రాక్షస, పాశవిక చర్యల ద్వారా పోర్చుగీస్ అధికారులు అణచుచుండటంతో ఈ ఉద్యమం అణగారిపోవడంలేదు. గోవాలో ప్రస్తుతం ఏదేశ పత్రికా ప్రతినిధుల ఉనికిని పోర్చుగీస్ అధికారులు ప్రజల అరెస్టు చేయడం వారిపై క్రూరకృత్యాలను జరిగడం కాస్త్రాలింగా అవినేకిగా వీరు వెళ్ళిపోయిన తర్వాత వీరి చర్యలు యథాప్రకారానికి రాగలవు విముక్తి ఉద్యమంలో పాల్గొన్నవారు

కాలేజి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక తీర్మానం కావించారు బలవంతపెన్ ప్రిజిక్ శకటాలే సత్యాగ్రహులను అదుపులకపోయాయనీ ఇక సంఘటిత మనస్తత్వంతో పని చేసే పోర్చుగీసువారి శకటాలు విడిచేయగలవనీ యీ తీర్మానంలో పాల్గొంటి చేయబడింది గోవా ఉద్యమంలో పని పోయిన వీరులకు తో పాల్గొర్పించబడ్డాయి

సత్యాగ్రహులు ఒకటిగా చావనివ్వమని వారి న్ముందుగా తాము పోర్చుగీసుల తుపాకిగుండ్లకు బలికాగ అడుగు పోమీ ఇస్తున్నారు.

పోర్చుగీస్ పోలీసులు శాంతియుతులూ నిరాయుధులయిన సత్యాగ్రహులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి హింసకోతోస్తుండటాన్ని విమర్శిస్తూ తమ విచారాన్ని తెలుపుతూ గోవనులు భారతదేశం నుండి వచ్చే విముక్తి ఉద్యమాన్ని విరమించవద్దని తాము గూడా తోటి భారతీయ సత్యాగ్రహుల ముందు నిలిచి అనువుల అర్పించగలమని వీరు హామీ ఇస్తున్నారు. వీరిలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న స్వాతంత్ర్య కాంక్ష పోర్చుగీస్ పరిపాలకులకు 'క్విట్ గోవా' నోటీసు ఇచ్చుటకై వేలకొలది గోవనుల సన్నద్ధపరచినది.

వాడవాడలా గోవా ఉద్యమానికి సానుభూతి

గోవా విముక్తి కమిటీ పిలుపు: నేడే చార్‌మినార్ నుండి ఊరేగింపు

హైదరాబాద్, ఆగస్టు 18

గోవా మృతవీరుల పట్ల ప్రజానీకం అత్యంత సంతాప గౌరవాలను వెల్లడిస్తున్నది. వాడవాడలా గోవా ఉద్యమం ప్రజల్లో ఉత్సాహాన్నీ, ఆతురతను ఉబుకెత్తిస్తున్నది. అనేక చోట్ల హర్తాళ్ళు, సభలు, పోర్చుగీసు విధానానికి నిరసన తీర్మానాలు జరుగుచున్నవి.

నిరాయుధులైన సత్యాగ్రహులపై పోర్చుగీస్‌లు జరిపిన అమానుష చర్యలకు అక్షేపణనూచకంగా దుకాణాలు, ఇండ్లు, వ్యాపార సంస్థల పై ఆగస్టు 20 వ తేదీన సల్లకెంబాల ఎగురవేయాలని ప్రజలు సల్ల బ్యాడ్జిలు ధరించాలని గోవా విమోచనకమిటి హుయిద్రాబాదులాళ పిలుపు ఇస్తున్నది

ఈ కమిటి 20 వ తేదీన వార్తా పత్రికలు సంపాదకీయ స్థలాన్ని సల్ల బార్డరుతోనే ఖాళీగా వదలాలని కోరినది. ఉభయనగరాలలో ఈ పరిణామాలు జరిగినందున నేటి హర్తాళం 19 వ తేదీన జరుపవలసిన అవసరం లేదని ఈ కమిటి స్పష్టం చేసినది గోవా విమోచనకమిటి హుయిద్రాబాదులాళ ఇంకొక సత్యాగ్రహదళాన్ని త్వరలో పంపవలసివస్తున్నది అందుకైనంతగా సర్వస్వాన్ని త్యాగంచేయడానికి ప్రజలుసిద్ధంకావాలని అభ్యర్థిస్తున్నది ఈ కమిటీకి చెందిన పైలట్ జట్టు ఎగ్రాకమీ సభ్యులు నేత్ర పరులు కి గంటలకు చార్‌మినార్ నుండి ఒక పెద్ద ఊరేగింపును తీస్తున్నారు. ఈ ఊరేగింపు పెద్దపెంట విశాలాలు సేకరించబడుతుంది.

పి. సి. సి. కార్యవర్గ తీర్మానం

హుయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఒక తీర్మానంద్వారా నిరాయుధులు శాంతియుతులయిన సత్యాగ్రహులపై పోర్చుగీస్‌లు జరిపిన కాల్పులఖండిస్తూ ధైర్యంగా తుపాకిగుండ్ల ఎదుర్కొన్న వారు అమరులు గోల్పోయినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపినది. ఈపోరాటాన్ని ధర్మానికి సత్యానికి జరుగుతున్నయుద్ధంగా వ్యాఖ్యానించినది

పి సి సి కార్యవర్గం

పండిత్ నెహ్రూ నిర్విరామంగా చేస్తున్న కృషివల్ల ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న విశ్వాసం వ్యక్తం చేయబడినది

బద్రూకా కాలేజి విద్యార్థుల సంతాపం

నిరాయుధ సత్యాగ్రహుల మీద పోర్చుగీసు దుష్కృత్యం హర్షిరంగా కాల్పులుజరిపి 30 మందిని బలిగొన్నందుకు సంతాపాన్ని వెల్లడిస్తూ బద్రూకా కాలేజి విద్యార్థులు ఇక్కడ సమావేశమయ్యారు

ఈ కమిటి 20 వ తేదీన వార్తా పత్రికలు సంపాదకీయ స్థలాన్ని నల్ల బార్డరుతోనే ఖాళీగా వదలాలని కోరినది. ఉభయనగరాలలో ఈ పరిణామాలు జరిగినందున నేటి హర్తాళం 19 వ తేదీన జరుపవలసిన అవసరం లేదని ఈ కమిటి స్పష్టం చేసినది గోవా విమోచనకమిటి హుయిద్రాబాదులాళ ఇంకొక సత్యాగ్రహదళాన్ని త్వరలో పంపవలసివస్తున్నది అందుకైనంతగా సర్వస్వాన్ని త్యాగంచేయడానికి ప్రజలుసిద్ధంకావాలని అభ్యర్థిస్తున్నది ఈ కమిటీకి చెందిన పైలట్ జట్టు ఎగ్రాకమీ సభ్యులు నేత్ర పరులు కి గంటలకు చార్‌మినార్ నుండి ఒక పెద్ద ఊరేగింపును తీస్తున్నారు. ఈ ఊరేగింపు పెద్దపెంట విశాలాలు సేకరించబడుతుంది.

పి. సి. సి. కార్యవర్గ తీర్మానం

హుయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఒక తీర్మానంద్వారా నిరాయుధులు శాంతియుతులయిన సత్యాగ్రహులపై పోర్చుగీస్‌లు జరిపిన కాల్పులఖండిస్తూ ధైర్యంగా తుపాకిగుండ్ల ఎదుర్కొన్న వారు అమరులు గోల్పోయినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపినది. ఈపోరాటాన్ని ధర్మానికి సత్యానికి జరుగుతున్నయుద్ధంగా వ్యాఖ్యానించినది

పి సి సి కార్యవర్గం

పండిత్ నెహ్రూ నిర్విరామంగా చేస్తున్న కృషివల్ల ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న విశ్వాసం వ్యక్తం చేయబడినది

బద్రూకా కాలేజి విద్యార్థుల సంతాపం

నిరాయుధ సత్యాగ్రహుల మీద పోర్చుగీసు దుష్కృత్యం హర్షిరంగా కాల్పులుజరిపి 30 మందిని బలిగొన్నందుకు సంతాపాన్ని వెల్లడిస్తూ బద్రూకా కాలేజి విద్యార్థులు ఇక్కడ సమావేశమయ్యారు

మృతవీరుల సహాయనిధి

కలకత్తా ఆగస్టు 18

పశ్చిమబెంగాల్ కాంగ్రెసుకమిటి గోవా మృతవీరుల కుటుంబాలకు సహాయ నిధి ప్రారంభించినది

ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి డా॥ బి సి. రాయిల్వారా ప్రధానమైనవారు అందజేయబడునని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీఅతుల్యఘోష్ అన్నారు

ఈశాన్యసరిహద్దు ప్రాంతం:

కొత్తఢిల్లీ, ఆగస్టు 18

ఈశాన్య సరిహద్దు ఎజన్సీ పాంతంలోని ట్యూనింగ్ డివిజన్‌ను ప్రభుత్వం ఒక స్వైక దళాన్ని మంజూరుచేయాలనీ ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రకటనచేశారు.

ఇక్కడ కొన్ని గ్రామాలలో కూలీలు గృహనిర్మాణాలు తిరుగుబాటు దర్యలు పెరిగిపోతుండటంవల్ల సైనికదళాన్ని పరిస్థితుల అదుపుచేయుటకు పంపవలసిన అవసరం కలుగుతున్నదని ప్రధాని సూచించారు ఈ సైనికదళం స్థానిక పౌర అధికారులతో సన్నిహితంగా వ్యవహరిస్తూ తిరుగుబాటుదారులు అణచబడగానే ఉపసంహరింపబడగలదు 19 ఆగస్టువరకు సైనికదళం ఆ ప్రదేశాలకు చేరుకొంటుంది.

రు. 16 వేల మోసం!

కొరంగాబాద్, ఆగస్టు 18

ఒక్కొక్క కాయిత అరేసి ప్రకారం ఒక ప్రయాణికుడు తాను స్టార్ ఏజన్సీ సోలీ ప్రాంతమయిందని చెప్పి హెచ్. ప్రాంతపు హైదరాబాద్ రాష్ట్రానికి సోలీ డిస్ట్రిబ్యూటర్‌నని చెప్పుకొంటూ ఇక్కడ రు 16 వేల వరకు మోసం చేశాడట ఈతన్ని గూర్చి పోలీసు దర్యాప్తు జరుపుచున్నది.

గోవా పరిస్థితిపై అర్జన్ మెంట్ ప్రతిపాదన

లోకసభలో త్రోసివేత

న్యూఢిల్లీ ఆగస్టు 18

గోవాపరిస్థితిపై లోకసభలో చర్చ జరిపించుటకు ప్రతిపక్షంవారు చేసిన ప్రయత్నం నేడు సఫలమైనది కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీనాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ గోవాలో పోర్చుగీస్‌వారి రాక్షసచర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగిన ప్రదర్శనలు విక్షిప్తత ఉద్రిక్త పరిస్థితి తమకు సభ చర్చించవలసిన అవసరాన్ని సృష్టించాయంటూ అర్జన్ మెంటు ప్రతిపాదనను చేశారు

ప్రొఫెసర్ ముఖర్జీ తన ప్రతిపాదనకు రెండు కారణాలతో సమర్థించారు ఒకటి దేశవ్యాప్తంగా జరిగిన ప్రతిపాదనలు ఈ సమస్యపట్ల ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి రెండవది సత్యాగ్రహ ఉద్యమం ఆపబడటం లేదుగదా తీవ్రతరం చేయబడుతున్నది ప్రభుత్వాన్ని ప్రజలు తూలనాడటానికి అవకాశం ఇవ్వకుండా తాము తీసుకొనే దర్యాల ప్రభుత్వం తెలుపాలని ఈ ప్రతిపాదనలో పేర్కొన్నారు.

స్పీకర్ ఈ అయిదా తీర్మానాన్ని చర్చకు పెట్టనిరాకరిస్తూ దేశవ్యాప్తంగా పెద్దపెట్టున ప్రదర్శనలు జరుగలేదని కొన్నిచోట్ల ప్రదర్శనలు జరిగినా సభ ఈ విషయాన్ని చొరవనే చర్చించవలసిన అవసరాన్ని సృష్టించబడం లేదని అన్నారు. [యు పి ఐ]

బ్రిడ్జిదండ్ చౌదరులతో ఒకఉపసంఘం ఏర్పాటు చేయబడింది-

రాష్ట్ర భూదాన యజ్ఞసమితికన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల శేషరావు అన్నారు ఉపసంఘానికి ఎక్స్‌అఫీషియో సభ్యులుగా వుంటారు-

జంట నగరాలలో మంచినీటి సరఫరా

విస్తృతపరచుటకు రు 264 లక్షల స్కీము

హుయిద్రాబాద్, ఆగస్టు 18

హుయిద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలకు నీటి సరఫరాను విస్తృతంచేయుటకు పి డబ్ల్యు డి శాఖ రు 264 లక్షలతో ఒక స్కీమును సిద్ధంచేసినది. ఉభయనగరాలలో జనాభా పెరుగుతుండటంవల్ల ఇట్టి అవసరం ఏర్పడుతున్నదని అధికారవర్గాలు తెలుపుతున్నారు ఈ స్కీము కింద దేవరూర్ రిజర్వాయర్ నుండి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులకు నీరు నింపబడగలదు (యు పి ఐ)

గోవాపై భారత సైన్యాల నడపాలి

హైదరాబాద్, ఆగస్టు 18

గోవా విముక్తికి తుదిదశపు సమీపించింది భారత దేశపు శ్రాంతియ సార్వభౌమత్వాన్ని రక్షించవలసిన బాధ్యత సాయుధ సైన్యాలది. మన సైనిక జట్లు తమ విధిని ఇప్పుడు నిర్వహించాల్సి ఉన్నదని ఆచార్య కృపలానీ ఏనాడో హెచ్చరించాడు అనాడు కాశ్మీర్‌లో చట్టబద్ధమైన ప్రభుత్వాలోక్కటు, హైదరాబాద్ ప్రజలు తమ నిరంకుశ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తూ కోరిన సహాయాన్ని కోరగా భారత ప్రభుత్వం అదుకొన్నది. భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యకు న్యాయదృష్టికల ప్రజలంతా సమర్థించారు ప్రజలు గోవాప్రజలు మాతృదేశంతో విలీనాన్ని ఆకాంక్షిస్తూ సాయశక్తులా కృషి చేస్తున్నారు వారి ఆక్రందనల విని సహాయపడటం భారతీయుల విధి, భారత ప్రభుత్వం తన సైన్యాల గోవాలోకి నడపాలి అంతర్జాతీయ చిక్కులు ఏమైనా ఏర్పడితే, మొదలు గోవానుండి పోర్చుగీసుల తరిమివేసి తర్వాత వాటిని పరిష్కరించుకొందాం పోర్చుగీసుల సాయుధ చర్యలకు వ్యతిరేకంగా సత్యాగ్రహాన్ని నడపమాడటంలో సంచయిష్టకు కాలులేదు గోవాను విముక్తం చేయాల్సిందే" అని గోవా సత్యాగ్రహంలో అనుభవం కాసిన కృష్ణ వీరులకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ హైదరాబాదులో జరిగినసభలో శ్రీ యాదిగిరిగన్నాథం గారు పేర్కొన్నారు.

ఇంకా ఈసభలో చంద్రశేఖర్, వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు. (ఎ ఎన్ ఎస్)

పిల్లల ఆభరణాల దొంగిలించే స్త్రీలు

పోలీసులచే ముగ్గురి అరెస్టు

హయత్‌నగర్, ఆగస్టు 18

చిన్నపిల్లలను ఎత్తుకొనివెళ్ళి వారిపై గల నగలను, విలువగల వస్తువులను అపహరిస్తున్నారని అనుమానింపబడుతున్న ముగ్గురు స్త్రీలను నేడు పోలీసువారు అరెస్టుచేశారు

పోలీసువారు, ఈ ముగ్గురు స్త్రీలు నికింద్రాబాద్‌లోని మోండా బజారు మార్కెట్ ప్రాంతంలోను, హయిద్రాబాద్‌లోని బేగంబజారు ఇత్వార్‌చౌక్‌లోను చిన్నపిల్లల విషోయమాటలు చెప్పి తీసుకొనివెళ్ళి వారివస్తువుల వలచుకొని తిరిగి పంపిస్తున్నారని చెబుతున్నారు. వీరివద్ద ఈవిధంగా అపహరింపబడిన వస్తువులు దొరికినవి

వీరిం గూర్చి దర్యాప్తు కొనసాగుతున్నది (ఎ ఎన్. ఎస్)

విజయవాడలో ఆగస్టు 15 ట

విజయవాడ, ఆగస్టు 18

విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరుపబడింది అన్ని భవనాలమీద ఉదయమే జాతీయపతాకాలు ఎగురవేయబడ్డాయి- ప్రభాత ఫేరీలు జరిగాయి ఆంధ్రరత్న భవనంలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు పతాకాన్ని ఎగురవేశారు ఎస్ ఆర్. ఆర్, సి ఆర్ కాలేజ్‌ప్రిన్సిపాల్ శ్రీ జి. సూర్యనారాయణగారు కాలేజిలో పతాకోత్సవము జరిపారు కమీన భారత పరిశోధనా సంస్థలో శ్రీజి సుబ్బరాజుగారు స్వాతంత్ర్యోత్సవ బిందు జరిపారు అరుణోదయ నాట్యమండలి వారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఆంధ్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ డిప్యూటీ నాయకుడుగా ఎన్నికైనందుకు శ్రీ ఎం. ఆర్ అప్పారావుగారి అధ్యక్షతన అభినందన సభ జరిపారు విజయ ట్యుటోరియల్ కాలేజిలో కె సి వెంకటరావుగారి అధ్యక్షతన సభజరిగింది జె సత్యనారాయణమూర్తి, ఎం వి. నారాయణమూర్తి, చిరంజీవరావు మున్నగువారు ప్రసంగించారు

హర్తాళ్

స్థానిక కళాశాలలో విద్యార్థిగా ఉన్న మూరి సీతారాము (ఆకిరిపల్లి) గోవా సత్యాగ్రహములో వీరమరణం చెందినందుకు గౌరవ సంతాప సూచకంగా కాలేజి విద్యార్థులు హర్తాళ్ జరిపారు ఆంధ్రలయోలా కాలేజి, ట్యుటోరియల్ కాలేజీల విద్యార్థులతోపాటు పెద్ద ఊరేగింపు జరిగింది విజయ ట్యుటోరియల్ కాలేజిలో సంతాపసభ జరుపబడింది

(ఎ- ఎన్ ఎస్)

మైసూరు ప్రభుత్వ అభివృద్ధి ఋణం

బెంగుళూరు, ఆగస్టు 18

మైసూరు ప్రభుత్వం ఏర్పాటుచేసిన 275 లక్షల రూపాయల 4 శాతి వడ్డీ ఋణం అంతకు మించిన విరాళాలు లభించి పూర్తిగా వసూలయినందున ఆపివేయబడింది ఈ ఋణం ప్రభుత్వ ఇరిగేషన్ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించబడుతుంది

ప్రతి ఆదివారము సాయంకాలము

శ్రీరామానుజ సిద్ధాంతసంఘం తరపున శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయములో (కోఠీనుండి నికింద్రాబాద్) ప్రముఖ పండితులచే భగవద్భక్తి విషయమై ఉపన్యాసములు జరుపబడుచుండును

డన్‌లప్

ట్రాన్స్‌మిషన్ బెల్టింగ్

చదరపు అంచు



మితవ్యయంతో అంచులు అరగకుండా చిక్కులేని లేక, కచ్చితంగా పనిచేయునట్లు ప్రత్యేకంగా నిర్మింపబడ్డాయి హై స్పీడ్, హెవీ డ్రైవులకు ఉత్తమమైనవి.

స్టాకిస్టు

బాట్లిబాయ్ & కంపెనీ

(హైద్రాబాద్) లిమిటెడ్

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

DRAX 5870

సున్నతి నం॥ అధిక భాద్రపద శు ౨ రా 11 1 పూర్ణ రా 11-43 ఉ వ 7 51 మొ॥ 9 23 వరకు

వైభవం. సమాజం

మనకు ఉత్తమమైన సామాజిక భావన వుండవలెను. సంతానం—సమాజముకొరకు, నా కొరకు గాదుఅని మనం భావించవలెను అటువంటి అపరిగ్రహ భావమును సమాజములో గేను తేదలిచినాను

వైభవమును, సంపదను పెంపుదల జేయదలచినాను సామాజిక వైభవమును, సంపదను కేవలము వ్యక్తియొక్క వైభవమును, సంపదను గాదు.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఆగస్టు 19 శుక్రవారము

మన పరిశ్రమలు

హైద్రాబాద్‌స్టేటు పరిశ్రమల పరిస్థితి నిగురించి

మేమప్పుడప్పుడు ప్రజలలో ప్రాకిపోతున్న అనుమానాలను వెల్లడిస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూయున్నాము కాని ప్రభుత్వ విధానములో యెట్టి మార్పుగాని వస్తున్నట్లు తెలియవచ్చుట లేదు. భూనమస్యను పరిష్కరించుటయందు యావద్భారతదేశానికి మార్గాన్ని చూపెడుతున్నామని నగర్వంగా చెప్పుకొంటున్న హైద్రాబాద్ ప్రభుత్వం పరిశ్రమల విషయములో అవలంబించే విధానము ప్లానింగ్ కమిషన్ ఆశయాలకు వ్యతిరేకంగావుండి అనుమానాలకు దారితీస్తున్నది

సిర్పూరు, సిర్సిల్కు ఫ్యాక్టరీలను ప్రభుత్వం బయటినుండి వచ్చిన ప్రయివేటు వ్యక్తులకు అప్పగించినప్పుడే కార్మికరంగాలలో మాత్రమే గాక సాధారణ ప్రజల్లోకూడ ప్రతికూలాభిప్రాయం లేర్పడియుండెను. ప్రభుత్వ ప్రతినిధులు చెప్పిన కల్లబొల్లి సాకులు యెవరినీ సంతృప్తిపరచలేదు. ఈ రెండు పరిశ్రమలలో స్థానిక కార్మికులను పెద్దపెట్టున తొలగించి బయటివారిని భర్తీచేయుట, ఈ పరిశ్రమలను హస్తగతంచేసుకొన్నవారు సొంతడబ్బు యెంతమాత్రము వినియోగముచేయకతిరిగి స్టేటు బ్యాంకు పైననే ఆధారపడుట ఆరంభంలో ప్రజలకు కలిగిన అనుమానాలను బలపరచినవి. ఈ మధ్య సిర్పూరు కార్మికులు నల్లజెండాలు ప్రదర్శించి తమ అభిప్రాయాలను వెల్లడించుకొనిరి కాని తొలగించిన కార్మికులందరిని తిరిగి నియమించుటకు మేనేజిమెంటువారు అంగీకరించలేదు. సిర్సిల్కు పరిశ్రమ పరిస్థితి మరీ అన్యాయంగా వుంది. ఇండస్ట్రియల్ ట్రస్టుఫండ్‌వారి నిర్వహణ కింద నున్నప్పుడు లాభాలనిచ్చే సిర్పూరు పేపరు మిల్సులో నిప్పుడు లాభాలు లేవట? ఈ రెండు పరిశ్రమలలో ప్రజాధనం వినియుక్తమైయున్నది అందుచే కేంద్ర ప్రభుత్వంవారు సత్వరమే విచారణ జరిపించుట అవసరం.

ఈ రెండు పరిశ్రమల పరిస్థితి యిట్లుండగా మరి రెండు పెద్ద పరిశ్రమలు ఇదే ప్రయివేటు వ్యక్తులకు అప్పగించబడినవి. ఆల్విన్ మెటల్ వర్క్స్‌ను నిర్వహిస్తున్న స్థానికులపై సర్వవిధములైన ఒత్తిడితెచ్చి గత్యంతరము లేక వారు వదలుకొనునట్లు చేయబడిందని వినవస్తున్నది ఇదే విధంగా ప్రభుత్వంవారు మరికొన్ని పరిశ్రమలను నిర్వహిస్తున్నవారిపై ఒత్తిడి తెస్తున్నట్లుకూడా చెప్పబడుచున్నది ప్రభుత్వ కంట్రోలుక్రిందవుండి ప్రభుత్వ ధనంతో నడుస్తున్న పరిశ్రమలలో యీ విధంగా చెరలాటములాడుటవలన కలిగే దుష్ట పరిణామాలకు అధికారములోనున్న వ్యక్తులు జవాబివ్వవలసి యుండును. ఈ విధానములో మార్పురానిచో కొద్ది సంవత్సరాలలో హైద్రాబాద్ స్టేటు ప్రభుత్వం తన్ను తాను విక్రయించుకొనినదై కోటీశ్వరులైన కొందరు వ్యక్తులకు గులాము కావలసివచ్చునేమో!

హైద్రాబాద్‌లో నధికంగా ఉత్పత్తి అయ్యే నూనెగింజలను ఉపయోగించుటకై రు, 25 లక్షల వ్యయంతో ఒక సబ్బు ఫ్యాక్టరీని స్థాపిస్తారట. ప్రభుత్వ (ప్రజా) ధనంతో స్థాపించి, దాన్నికూడ యెవరికో అప్పగించుటే మన ఆశయమైనచో దీన్ని స్థాపించకపోవుటే మేలు ప్రభుత్వము అవలంబిస్తున్న విధానమువల్ల హైద్రాబాద్ స్టేటు ప్రజలలో ఉత్సాహం పూర్తిగా నశించిపోతున్నది. తాజ్ గ్లాస్ ఫ్యాక్టరీ మున్నగువాటి వ్యవహారము ప్రభుత్వ గౌరవాన్ని అధికంచేయునదిగా మాత్రము లేదు.

యు. ఎన్. వ్యవసాయనిపుణులు

బెంగుళూరు, ఆగస్టు 18

భారతదేశంలో వ్యావసాయిక పరిశోధన, విద్యలకు సహాయ భూతమై 2 లక్షల డాలర్ల కార్యక్రమానికి సంబంధించి వ్యవసాయ నిపుణులతో కూడిన యు ఎన్ టెక్నికల్ ప్రతినిధి వర్గం యిక్కడికి చేరింది

ఈ ప్రతినిధివర్గంలో డా॥ పీకాక్ (టెన్నెస్సీ విశ్వవిద్యాలయపు జీన్), డా॥ పార్కర్ (యు ఎన్ టెక్నికల్ కోఆపరేషన్ అడ్మినిస్ట్రేషన్ వ్యవసాయనిపుణులు) తదితరులు ఉన్నారు

వీరు స్థానిక వ్యవసాయాధికారులతోను మంత్రితోను చర్చించి పరిశీలనకర్నూలుకు బయలుదేరారు వారుతిరిగి 23 వ తేదీ వచ్చి మైసూరు, ఆంధ్ర, మద్రాసు, కేరళ వ్యవసాయశాఖ డైరెక్టర్లతో చర్చిస్తారు

వ్యవసాయకార్యక్రమాలను యీ అమెరికన్ నిపుణులు నిర్వహిస్తూ భారతీయులను నిపుణులుగా తరిఫీదు ఇవ్వడం యీ సాంకేతిక కార్యక్రమంలో ఒకభాగం. (యు పి ఐ)

రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ఋణాలు

బొంబాయి, ఆగస్టు 18

1957 సంవత్సరపు 4 శాతి వడ్డీగల ప్రభుత్వ ఋణాలు సన్నతిశ్రీ పూర్తి మొత్తం వసూలు పొందిన ఆంధ్ర, మధ్య ప్రదేశ్, మద్రాసు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఆపివేయబడినట్లు రిజర్వు బ్యాంకు ప్రకటనవల్ల తెలుస్తున్నది. (యు పి-ఐ)

ప్లానింగ్ కమీషన్‌కోర్కె వల్ల ద్వితీయప్రణాళిక అంచనా తగ్గింపు?

— ముఖ్యమంత్రి వివరణ

హయిద్రాబాద్, ఆగస్టు 18

రాష్ట్రప్రభుత్వాలు తాయారుచేసే పంచవర్ష ప్రణాళికలతోపాటుగా ఎడాదివథకాలుకూడా తయారుచేయవలసిందని ప్రధానిజవహర్‌లాల్ నెహ్రూ తెలిపినట్లు రాష్ట్రముఖ్య మంత్రి డా॥ బూరుల రామకృష్ణరావుగారు గత రాత్రి కోఠీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

నెహ్రూ రష్యాపర్యటన తర్వాత జరిగిన జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశంలో ప్రధాని యీసూచనచేశారని ముఖ్యమంత్రి తెలిపారు

"ప్లానింగ్ కమీషన్‌వారు ఇంకా ముసాయిదా ప్రణాళికల అంచనాలను తగ్గించవలసిందిగా రాష్ట్రాలను కోరారు. ఇందువల్ల ప్రజలనుకాస్త సహనపడవచ్చు. ఈకోరిక ప్రకారం హయిద్రాబాద్ పంచవర్షప్రణాళిక కూడా కొంతవరకు ఇప్పటికి 400 కోట్లనుండి తగ్గించబడవలసియుంటుంది. అయినా హయిద్రాబాద్ రాష్ట్రం వెనుకబడియుందని కాబట్టి కొంత ప్రత్యేకావకాశాలకువీలుకల్పించాలనీ నేనుప్లానింగ్ కమీషన్‌ను కోరాను ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రం ఆటంకం కల్పించవద్దని ప్లానింగ్ కమీషన్‌తో వాదిస్తాను అంతకీ కాదనప్రణాళిక అందనాతగ్గించవలసియేవచ్చినప్పుడు తక్కువప్రాధాన్యంగల స్కీములు వదిలివేయబడుతాయి ఈ ద్వితీయ ప్రణాళికను చర్చించేందుకు అసెంబ్లీ సభ్యులకు ప్రజలకు సంపూర్ణావకాశం ఇవ్వబడగలదు" అని ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారన్నారు.

ఈ సమావేశానికి యీదివుల్లోని భారతరాయబారి అలీయావర్జంగ్ కూడా విచ్చేశారు

(యు పి.ఐ)

మద్రాసులో సంగీత వాద్యాల ఉత్పత్తి

శిక్షణ కేంద్రం నెలకొల్పు సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

భారతీయ సంగీత వాద్యాలను ఉత్పత్తిచేసే పనిలో శిక్షణయిచ్చే సంస్థను అఖిలభారత చేతివృత్తుల బోర్డు మద్రాసులో నెలకొల్పు నిర్ణయించినది బోర్డు కార్యవర్గం యిక్కడ సమావేశమై ఈ సంస్థ ఏర్పాటుకు ఒక ప్రణాళికను రూపొందించినది

ప్రజలకు ఉత్తమరకపు సామగ్రిని అందించడానికై ఈ సంస్థ శాస్త్రీయ పద్ధతులపై సంగీతవాద్యాల ఉత్పత్తిపై శిక్షణ యిస్తుంది

మద్రాసు విశ్వవిద్యాలయ సంగీత ఆచార్యుడు ప్రొ॥ సాంబమూర్తి దీనికి యాజమాన్యం వహిస్తారు

యూనివర్సిటీలో అగ్నిప్రమాదం

లక్షరూపాయల విలువైన పుస్తకాల నాశనం

హయిద్రాబాదు, ఆగస్టు 18

గతరాత్రి ఉస్మానియావిశ్వవిద్యాలయ అమీనాబాద బ్యూలో భవనంలో సంభవించిన అగ్నిప్రమాదానికి సుమారు ఒకలక్ష రూపాయల విలువచేసే పుస్తకాలు దహనమైపోయినవి

అగ్నిని నివారణకదళం సకాలంలోనే వచ్చి ఖర్చుచేసినప్పుడు కాలంకాకుండా రక్షించినది భవనంకూడ కొంతవరకు దహనమైనది అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదు

ఇంగ్లీషు స్థానంలో దేశీయ భాషలు

సిమ్లా, ఆగస్టు 18

పంజాబ్ మంత్రివర్గం రెండు రోజులపాటు సమావేశమై పంజాబ్ ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయడంలో ఇంగ్లీషుస్థానంలో హిందీ పంజాబీలను ప్రవేశపెట్టే విషయాన్ని చర్చించినది కార్యదర్శులతో సహా పంజాబ్ మంత్రులందరూ హాజరైనారు

పాట్నా కాల్పుల విచారణ

ప్రధాన న్యాయమూర్తి నియామకం

పాట్నా, ఆగస్టు 18

ఇటీవల పాట్నాలోజరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ కె దాస్‌ను నియమించినట్లు తెలుస్తున్నది

వరదలవల్ల నష్టం

లక్నో, ఆగస్టు 18

ఈ సంవత్సరం వరదలవలన సంభవించిన నష్టం 40 నుండి 50కోట్ల రూపాయలవరకుఉన్నదని అంచనా వేయబడినట్లు యు. పి- రెవెన్యూ మంత్రి రాష్ట్రవిధాన సభలో ప్రకటించారు.

వరదపరిస్థితిపై రెండురోజుల చర్చను ప్రారంభిస్తూ 2200 గ్రామాలలో 8 లక్షలకుంది పశువులు 60 లక్షల ఎకరాల భూమి వరదలకు పాల్పడిన దని ఆయనన్నారు

వరదలలో అనుసరించు ప్రాణాలకు కోల్పోయారు, 2వేల పశువులు కొట్టుకొనిపోయినవని, మూడున్నర లక్షల ఇండ్లు కూలిపోయినవనిఆయనన్నారు

వరదలు యిప్పటికీ తగ్గుముఖం పట్టినవి.

పత్రికా రచయితలకు అలవెన్సు

హుద్రాసు, ఆగస్టు 18

"ఆంధ్రపత్రిక" సంపాదక వర్గ సభ్యులకు మేనేజిమెంటువారు నెలకు 50 నగర అలవెన్సును మంజూరు చేశారు ప్రెస్ కమీషన్ యిట్టి అలవెన్సులు యివ్వాలని తన నివేదికలో సిఫార్సు చేసియుంది ఆ నివేదికను ప్రభుత్వం ఆమోదించి యజమానులపై ఒత్తిడితేవడానికి పూర్వమే తనంతకు తానుగా ఆ సిఫార్సును అమలు పరచిన మొదటిపత్రిక యిదియే

ఢిల్లీలో 'గోష్ఠి భవనం'

37 లక్షలఖర్చుతో జాతీయఅంతర్జాతీయ సమావేశాల నిమిత్తం నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

జాతీయ, అంతర్జాతీయ సమావేశాల నిమిత్తం న్యూఢిల్లీలో ఒక భవనాన్ని నిర్మించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. 1956 నవంబరులోజరిగే యూనెస్కో సమావేశ సమయానికి యీభవనం నిర్మించబడితీరి సిద్ధంకాగలదు

కింగ్‌ఎడ్వర్డురోడ్‌లో యీ భవనానికి పునాదులు త్రవ్వుతున్నారు ఇది మూడంతస్తుల భవనం 37 లక్షల ఖర్చుతో భవననిర్మాణం సాగుతుంది. ఇక ఫర్నిచర్‌కు, ఎయిర్‌కండిషన్ ఏర్పాట్లకు, తర్జుమాల సౌకర్యాలకు వేరుఖర్చు అవుతుంది లక్షా 30 వేల చదరపు అడుగుల మేరమీద యీ భవనం నిర్మించబడుతున్నది

165 అడుగుల పొడవు 145 అడుగుల వెడల్పుండే యీభవనపు సమావేశపుహాలులో 700 మంది కూర్చోడానికి వీలుగా కుర్చీలు, జల్లులఅమర్చబడుతాయి వేరే కాలక్షేపంలో 300 మంది ప్రేక్షకులు కూర్చోవచ్చును.

సుందరపునాదం రూపంలోగల బల్లలు దుట్టు 70మందికూర్చోడానికి చర్చించుకోడానికి వీలుగా 5 కమిటీ గదులు కూడా యీ భవనంలో నిర్మిస్తారు 4 విశ్రాంతిగదులు, ఒక భోజనశాల, ఒక కేంటీయాలుకూడా ఉంటాయి

ఈ భవనపు ప్రధానద్వారం నల్లరాతితో బాగ్దాశిల్పంతో నిర్మించబడుతుంది ద్వారానికిగల ఆర్చి వేడ్ రాతితో నిర్మితమౌతుంది (యు-పి-ఐ)

నెల్కొండలో పాకిస్తాన్ పతాకం

ఆగస్టు 15న ప్రత్యక్షం

హైద్రాబాద్, ఆగస్టు 18

పాకిస్తాన్ పతాకాన్ని పోలివుండే ఒక అపవిత్ర జండా ఆగస్టు 15వ తేదీ ఉదయం వరంగల్లు 10 మైళ్ళ దూరంలోగల నెల్కొండ రైల్వే స్టేషన్‌వద్ద ఎగురవేయబడివుంది

ఎవరో స్టేషన్‌వద్ద దీనినికట్టి పారిపోయినట్లు చెప్పబడుతున్నది- జిల్లా పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ వెంటనే ఆ పతాకాన్ని తొలగించివేశారు పోలీసులు జాగ్రత్తచర్యలు తైకొన్నారు

హైద్రాబాద్ రైల్వే సీనియర్ ఆఫీసర్ నెల్కొండవెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. ఇంతవరకు అరెస్టులు జరగలేదు

అనధికార వార్తలప్రకారం ఆగస్టు 16న నిజామాబాద్‌జిల్లా ఆర్మూరులో అట్టి పతాకం కనిపించినది

(ఎ ఎన్-ఎస్)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో స్థానిక సంస్థలకు ప్రాధాన్యం

మునిసిపాలిటీల అధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభిస్తూ మంత్రి ఎక్కొటే వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 18

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్కొటే ధి నేటి ఉదయం పైరతాబాద్‌లోని ఇంజనీర్లు ఇన్స్టిట్యూట్‌వద్ద నగర మరియు పట్టణ మునిసిపాలిటీల అధ్యక్షుల ద్వితీయ మహాసభను ప్రారంభిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో స్థానిక సంస్థలకు ప్రముఖ స్థానం యివ్వబడిందని దాని విజయం వారు తీసుకొనే శ్రద్ధపై ఆధారపడి వుంటుందని అన్నారు మునిసిపాలిటీలకు సంబంధించిన అభివృద్ధి పనుల్ని తమంతతాముగా స్థానిక సంస్థలు అమలు జరుపుకోవాలని మంత్రి అన్నారు.

ఈ సమావేశాన్ని ప్రారంభించిన శ్రీ ఎక్కొటే యే అధ్యక్షత వహించారు రేపు సాయంత్రంతో సమావేశం ముగుస్తుంది 150 స్థానిక సంస్థల అధ్యక్షులుగాక హైద్రాబాద్ మేయర్ శ్రీ సలాహుద్దీన్ అహ్మద్‌ఖాన్, సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎం రంగపాండు మాజీ హైద్రాబాద్ మేయర్ శ్రీ మాడపాటి హనుమంతరావు, స్థానిక స్వపరిపాలనాశాఖ కార్యదర్శి శ్రీ నజాఫ్ అలీఖాన్ సికింద్రాబాద్ మాజీ మేయర్ శ్రీ ఎస్-ఆర్ వెంకటేశం, ఉభయ నగరాల మునిసిపల్ కమీషనర్లు శ్రీ ఎస్. దుర్గయ్య, భర్గరాజ్ మాథూర్ తదితర అధికారులుకూడ హాజరైనారు

శ్రీ ఎక్కొటే తన ప్రసంగంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద సంకల్పించబడిన మొత్తంలో 400కోట్ల ఖర్చులోనూ స్థానిక స్వపరిపాలనా శాఖ ప్రణాళికలకే రు 49 కోట్లు కేటాయించబడినదని చెల్లడించారు ఈ ప్రణాళికలు నీటి సరఫరా, డ్రైయినేజి, పారిశుద్ధ్యక మరియు తక్కువ ఆదాయంగలవారికి గృహవసతి, వీధులను పరిశుభ్రపరచుట, పట్టణ ప్లానింగ్‌లకు సంబంధించినవి.

అందుకాబట్టి లోపించిన సంపదసంతాపూర్తిగా వినియోగించుకొని ద్వితీయ పంచవర్షప్రణాళికక్రింద పథకాలకు పెట్టుబడి పెట్టడానికి వినియోగించాలని మంత్రి అధ్యక్షులకు కోరారు

మునిసిపాలిటీల బడ్జెటులు అశాస్త్రీయంగాలేని దృష్ట్యా వాటిలో పూర్తి రాయితీనమార్పు అవసరమని మంత్రి అన్నారు చాల మునిసిపాలిటీలలో ఆదాయంకంటె ఖర్చు ఎక్కువ. జనాభాబట్టి ఆదాయం ఖర్చు చాల తక్కువగా ఉండటం ఒక సర్వేలో తేలింది పక్కరాష్ట్రాలలోని మునిసిపాలిటీలతో పోల్చితే పన్నులు చాల తక్కువగా నున్నవి

స్థానిక సంస్థల తక్కువ ఆదాయానికి ముఖ్య కారణాలు, 'పన్నులతక్కువగా విధించడం పన్నులిస్తకాలంలో విధించలేక పోవడం అందుబాటులో నున్న సంపదసంతాలను వినియోగించలేక పోవడం' అని శ్రీ ఎక్కొటే అన్నారు

నీటి సరఫరా డ్రైయినేజి ప్రణాళికలలో పూర్తి మొత్తాన్ని ప్రభుత్వం యివ్వలేనిగా మునిసిపాలిటీలు తమ స్వంత ఆదాయంనుండి కొంత వరకు సమకూర్చాలని స్వచ్ఛంద కాయకష్టం కొన్నిరూపంలో స్థానిక విరాళాలను సేకరించాలని ఆయనన్నారు

మంత్రి మునిసిపాలిటీలు అప్పులు తీసుకోవడం నిరసించాలని ఎందువలన ననగా అప్పుల్ని తిరిగి తీర్చడం మునిసిపాలిటీలో పథకాలు భరించడం సులభం కాదు ప్రభుత్వంవద్ద డబ్బు కొరతగా నున్నందునతగినంతగా స్థానిక సంస్థలకు గ్రాంటులివ్వడం వీలుకాలేదని మంత్రి అన్నారు స్థానిక సంస్థలు తమ సంపదను అన్ని విధాలా సక్రమంగా వినియోగిస్తే తమంతి తాముగా డబ్బును చేకూర్చుకొని దశ దఫాలుగా పట్టే ఖర్చును అభివృద్ధిపనుల ఖర్చును కూడ భరించదగలుగునని అన్నారు-

మునిసిపల్ చట్టంలో స్థానికసంస్థలు ప్రభుత్వం నిర్దేశించే నూతనాలపైనగర లేక పట్టణవాసుల సాంఘిక ఆర్థిక, స్థాయిని అభివృద్ధి పరచడానికి చిర్యలు గైకొనాలని కోరే అంశంగలదనిమంత్రి చెల్లడించారు

స్థానిక సంస్థలకు ఎక్కువ అధికారాలను యివ్వడానికి ప్రభుత్వం తీసుకొన్న కానన సర్యాన్ని వివరిస్తూ వచ్చే కొద్దిమాసాలలో సవరణబిల్లుల్ని శాసనసభ ఆమోదిస్తుందని దీనివలన మునిసిపాలిటీలపై ప్రభుత్వ కంట్రోలు చాల వరకు సడలించబడునని ఫలితంగా మున్సిపాలిటీలు ప్రభుత్వ జోక్యం లేకుండగా తమ అవసరాన పరిపాలనా వ్యవస్థను నిర్వహించుకొనునని ఆయనన్నారు

మునిసిపల్ పరిపాలనలోని వివిధ సమస్యల పరిశీలన నిమిత్తమై ప్రభుత్వం రాష్ట్రంలో ఒక పరిశోధనా బ్యూరోను ఏర్పాటు చేయదలచినట్లు మంత్రి చెల్లడించారు. పరిశోధనా బ్యూరోలాటి ఒకసంస్థ రాష్ట్ర మరియు స్థానికఅధికారులకు సమాచారాన్నివ్వడమేగాక రాష్ట్ర స్థానిక సమస్యలపై ప్రస్తుత పనిని ద్విముఖీకరించేయడానికి దోహదమిచ్చును

స్థానిక స్వపరిపాలనా నిర్వహణలో ప్రభుత్వం సంకల్పించిన వివిధపథకాల్ని మంత్రి వివరించారు- వీటిని సమర్థవంతగా సాధించడానికై స్థానికసంస్థలకు, ప్రభుత్వానికిమధ్య సన్నిహిత సహకారం అవసరమన్నారు

ప్రస్తుతంగల యిరుకుపురి స్థానంలో అధికం సలుపుకు ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లుండాలని ప్రభుత్వం తాత్కాలికంగా నిర్ణయించినది ప్రతి ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలోగల స్థానిక సంస్థల సంఖ్య చాలఎక్కువగా ఉండటంవలన వివరాలను గమనించడం అసాధ్యమైపోతుంది

స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు తమకు స్థానిక పరిపాలనలో శిక్షణ యివ్వడానికి ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నదని మంత్రి అన్నారు.

ఈ కేంద్రం హయిద్రాబాద్ నగరంలో నెలకొల్పబడుతుంది

ప్రభుత్వ యంత్రాంగాన్ని స్వల్పంచేసి సార వ్యవహారాలపై దృష్టి సారిస్తూ పరిపాలనను వ్యాప్తిపరచడంపై సమర్థవంతంగా పని చేయడం ఆధారపడివుంటుందని మంత్రి అన్నారు

ప్రత్యేకాహ్వానంపై పాల్గొంటూ స్థానికప్రభుత్వసంస్థ డైరెక్టర్ శ్రీ అర్ధి బాలాకూడ ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

ఎజండాలోని ప్రతి అంశాన్ని పూర్తిగా పరిశీలించి తీర్మానాలకు రూపొందించడానికై సమావేశం ఒక ఉపసంఘాన్ని నియమించినది ఈతీర్మానాలను రేపటి సమావేశం పరిశీలిస్తుంది.

ఈసమావేశ ఎజండాలో: మునిసిపాలిటీలు పట్టణ నీటిసరఫరా, డ్రైయినేజి విధానం మున్నగు ప్రజోపయోగ పనులలో యివ్వాల్సిన మొత్తం మున్సిపల్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంత వరకు విన్నాల విచారణ కమీషన్ నివేదికా పరిశీలన; ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మునిసిపాలిటీల పాత్ర, పట్టణ ప్లానింగ్ పట్టణ ప్రాంతాలకు పథకాలు మున్నగునవి గలవు

నగరంలో ఆగస్టు 15

హయిద్రాబాద్, ఆగస్టు 15

ఉత్సాహ ప్రజాపీకం జరుపుకొన్న ఆగస్టు 15 ఉత్సవవార్తలను మరికొన్నిటిని ఇక్కడ ఇస్తున్నాం:-

రంగ్‌రేజ్ బజార్

నికింద్రాబాద్ రంగ్‌రేజ్ బజార్లోని జాతీయయువజనసంఘం తరపున స్వాతంత్ర్య దినోత్సవం 14 వ ఆగస్టురాత్రి శ్రీ రామదాసుగారి అధ్యక్షతన జరుపబడెను శ్రీయతులు వి విశ్వనాథ్, వి. హి రోజ్ జి రావు, రామకృష్ణమూర్తి సిద్ధాంతి క్రిష్ణయ్య ఉపన్యసించిరి రాత్రి 12 గంటలకు శ్రీ జి రాంలాల్‌గారు పతాకారోహణము చేసిరి తర్వాత శ్రీ ఎస్ అనంతగారు అమరజీవులకు జోహార్లుఅర్పించిరి జరుపనటిరోజు రాత్రి గాంధీజీవిషయమై చిత్రకథ చెప్పబడెను ఉదయం జిల్లాకాంగ్రెసువారేర్పాటు చేసిన ఊరేగింపులో సభ్యులు పాల్గొనిరి-

జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ జి-వార్డు కాంగ్రెస్ కార్యాలయములో 15 వ ఆగస్టు ఉదయము హనుమను శ్రీ హబీబ్ అలీఖాన్ (మునిసిపల్ కౌన్సిలర్) గారి దేవతాకావందనములతో ప్రారంభమయినది. ఆ తర్వాత స్కూలుపిల్లల ఆటల ప్రదర్శనములు జరిగినవి

జగదీశ్ రాత్రి పాఠశాల

జగదీశ్ రాత్రి పాఠశాలలో ఉప మంత్రి శ్రీ ఎం ఎస్ రాజలింగంగారు పతాకోత్సవంజరిపారు. పాఠశాల అవరణం కళలువండువుగా అలంకరించబడినది

ఉత్తమ రాత్రి పాఠశాల

ఐకీర్‌బాగ్‌లోని ఉత్తమ రాత్రి పాఠశాలలో మేజర్ హరిసింగ్‌దాస్ జాతీయపతాకాన్ని యెగురవేశారు. ఖత్నం సమాజసేవకురాలు శ్రీమతి నరోజినీదేవి, ఎం. వెన్నయ్య, పి. వి. రాంచందర్, రాంచందర్‌రావు రలు పసంగించారు

బేగంపేట పబ్లిక్ స్కూలు

ప్రిన్సిపాల్ రాయి శివరాజ్ బహదుర్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ప్రిన్సిపాల్ తన ప్రసంగంలో స్వాతంత్ర్యానంతరం సాధించిన విజయాన్ని వివరించారు పిల్లలు దేశ క్షేమాభివృద్ధికి ప్రముఖపాత్రవహించాలని అన్నారు తరువాత పిల్లలకు మిఠాయి పంచబడింది.

హయిద్రాబాద్ భూదాన సమితి

క్రొత్త సభ్యుల నియామకం

హయిద్రాబాద్, ఆగస్టు 18

దేశమంతటా ఇటీవల ఆచార్య వినోబాభావే భూదాన సమితులన్ని జిల్లా రద్దుచేయడంవలన అఖిలభారత సర్వసేవా సంఘం హయిద్రాబాద్ రాష్ట్ర కేంద్ర భూదానసమితికి క్రింది 14 మందిని నామినేట్‌చేసింది

శ్రీయతులు వి రామకృష్ణరావు స్వామిరామానందతీర్థ, జాన్ జి యస్ మేల్కోటే, మీర్ అక్బర్ అలీఖాన్, చుండి జగన్నాథం, కోదండరామరెడ్డి లోదన్‌దాస్ మదన్, రాంకిషన్‌ఖూబ్ అచ్యుతరావు దేశపాండే, శ్యామరావు బోధంకర్, కె వైద్యనాథన్, ఇనాందార్, ఉమ్మెత్తల కేశవరావు (కన్వీనర్), శ్రీమతి నాగం లక్ష్మీబాయి

కొప్పల్ నుండి వెళ్ళిన సత్యాగ్రహ దళం

అనుభవాల వివరణ

కొప్పల్, ఆగస్టు 18

గోవాలోసత్యాగ్రహంచేసి కొప్పల్ జిల్లా తిరిగివచ్చిన ఆరుగురుసభ్యుల సత్యాగ్రహదళం తమ అనుభవాన్ని ఇలా తెలిపినది

కార్వార్‌నుండి 25 మైళ్ళదూరం దట్టమైన అడవులనుండా రాత్రిపూట నడచి కానకోనాను 10 వ తేదీ ఉదయం చేరుకొన్నాం. అక్కడి పోలీస్ స్టేషన్‌పై భారత జాతీయజెండా ఎగురవేయ ప్రయత్నింపగా కాపలా ఉన్న పక్క అరవడంతో కాపలా కానుక్న నీగ్రోలు, పోర్చుగీస్ వారు మేల్కొన్నారు సాయుధులైన ఈ పోలీసులు మాపైబడి తీవ్రంగాకొట్టారు స్టైన్‌గన్‌ల మూపై కాలువగల మని తుపాకి పెట్టి తర్వాత కిరమింది ఒక గదిలో నిర్బంధించారు ఆహారం త్రాగుటకు నీళ్ళు ఇవ్వలేదు లాకప్‌లో మమ్ముల ఇంకా హింసించింది భారత సరిహద్దు వద్దకు తెచ్చి వదలివేశారు

(ఎ ఎన్ ఎస్)

చేనేత పరిశ్రమకై 50 లక్షల ఖర్చు

డిప్యూటీ పరిశ్రమలమంత్రి వివరణ

హుస్నాబాద్, ఆగస్టు 18

నిన్న హుస్నాబాద్‌లో చేనేత వస్త్ర విక్రయశాలకు ప్రారంభోత్సవంకావిస్తూ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ విరూపాక్షప్ప హైదరాబాద్ ప్రభుత్వంచేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధికోసం 50 లక్షలను ఖర్చుపెట్టిందని తెలిపారు వివాదాస్పదం కన్న ఇప్పుడు వారిపరిస్థితి బాగున్నదని ఆయనఅన్నాడు.

స్థానిక చేనేత సహకార సంఘాన్ని కాయన30వేల రూపాయలతోనుండారీ చేసి ఇక్కడిచ్చారు

ముఖ్యంగా చేనేతసమస్యను పరిష్కరించాలంటే చేనేత వస్త్రాల ధరలతగ్గింపునకు ప్రయత్నించాలనీ మార్కెటింగ్ సౌకర్యాలు ఎక్కువకలిగించాలనీ ఆయన అన్నారు.

వ్యవసాయం తర్వాతచేనేతపరిశ్రమ ప్రధానమైనకుటీర పరిశ్రమ అనిఆయన పేర్కొన్నారు (యు పి ఐ)

బాండుంగ్ సభ: గోవా సమస్య

రాజ్యసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

గోవా సమస్య బాండుంగ్ సమావేశంలో చర్చించబడలేదనీ అసలా సమస్యను ఇండియా తర్చుకు తేలేదనీ నిన్న రాజ్యసభలో ప్రధాని నెహ్రూ తెలియజరిచారు

బాండుంగ్ సమావేశంలో కలోనియలిజం మూర్తం పాధారణంగా చర్చించబడి తరమించబడింపని శ్రీఎస్ ఉహంతి ప్రశ్నకు ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజరిచింది.

పశ్చిమ ఇరాన్, ట్యూనీషియా మొదలైన సమస్యలు చర్చింపబడినప్పుడు గోవా ఎందుకు చర్చించబడలేదు అన్న ప్రశ్నకు నెహ్రూ జవాబిస్తూ ఇండియా ఆ విషయం చర్చకుతేలేదన్నారు మొదట బాండుంగ్ సమావేశం విర్పాటైనప్పుడు ప్రత్యేకసమస్య లేవీ చర్చించరాదనుకున్నాం, కాని కొన్నిరాజ్యాలు కొన్ని సమస్యలను తెచ్చాయి కాగా ఇక కాలనీల సమస్యనుమీ తీసుకుంటే అదే ఒక పెద్ద బాధిత అవుతుంది. అందువల్ల ఇండియా గోవాసమస్యను బాండుంగ్ సమావేశంలో తీసుకురాలేదు అని నెహ్రూ వివరించారు

భూదేశీయత: కలోనియలిజాన్ని తొలగించడానికి ఎవైనా చర్యలు తీసుకోవాలని బాండుంగ్‌సభ నిర్ణయించిందా?

నెహ్రూ: చర్యలు తీసుకోవలసినది ఆయా ప్రభుత్వాలు అది బాండుంగ్ సభ చర్చించవలసిన అంశం కాదు

బి. సి ఘోష్ అనలు కలోనియలిజం సమస్య బాండుంగ్ సమావేశంలో ఇంతకన్న ముందుకు గొనిపోగలదేలుంచా?

నెహ్రూ: బాండుంగ్ సభలో ప్రత్యేక చర్యలకు వీలుండేదు. అనలు 29 రాజ్యాలుకలిసి ఒక అభిప్రాయానికి రావడమన్నదా ఒక ప్రధాన విషయం. (యు పి-ఐ)

ఇల్లుకూలి ఒకని మృతి

కాన్పూరు, ఆగస్టు 18

నిన్న సాయంత్రం జోరువానవల్ల సుతర్లాగా పాంతములో ఒక ఇల్లు కూలిపోయినందున దానికిందపడి ఒక వ్యక్తి చనిపోయాడు మరొకరు గాయపడ్డారు

నెహ్రూ ఛేబర్‌ల తమిళ నాడు పర్యటన

అక్టోబర్, నవంబర్ నెలల్లో

మద్రాసు, ఆగస్టు 18

మద్రాస్ రాష్ట్రానికి వచ్చే అక్టోబర్‌లో ప్రధాని నెహ్రూ వచ్చినప్పుడు రెండురోజుల పాటు తమిళనాడును పర్యటించవలసిన- ప్రధాని పర్యటనకై శాస్త్రాత్మకంగా అక్టోబర్ 3,4 తేదీలు నిర్ణయింపబడినవి ప్రధాని తంజావూర్, తిరుచునాపల్లి, సేలం, దక్షిణఆర్కాట్ ఉత్తర ఆర్కాట్, పాండిచెరి, కరైకాల్‌ల పర్యటిస్తారు- ఇంకా పర్యటన వివరాలు రూపొందింపబడలేదు-

కాంగ్రెస్‌అధ్యక్షులు డేబర్‌గూడా నవంబర్ ఆఖరు లేక డిసెంబర్ తొలి వారంలో తమిళనాడును పర్యటిస్తాడు

(యు పి ఐ-)

వేరుశనగ నూనె ఎగుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

భారత ప్రభుత్వం వేరుశనగ నూనె ఎగుమతి విధానాన్ని సమీక్షించి రంగంలోవున్న వేరుశనగ ఎగుమతి వ్యాపారులు, వేరు శనగనూనెవుత్పత్తిదారులు 1955 అక్టోబరు ఆఖరువరకూ ఎగుమతి చేయడానికివరిశీంచి మొత్తాన్ని విడుదల చేయడానికి నిర్ణయించింది

వేరుశనగ ఎగుమతి వ్యాపారులకు వారు వి సంవత్సరంలో అత్యధిక మొత్తం ఎగుమతి చేశారో ఆ మొత్తంలో నూటికి పదున్నర వంతుల మొత్తాన్ని ఎగుమతి చేయడానికి ఓడ రేవులలోని కైసెన్సింగు అధికారులు అనుమతి యిస్తారు. వేరుశనగనూనెఉత్పత్తిదారులకు 1955 ఫిబ్రవరినుంచి 1955 జూలై 31 వరకూ వారు ఎగుమతిచేసిన మొత్తాలనుబట్టి అనుమతి యివ్వబడుతుంది పైన పేర్కొన్న కాలంలో తమ ఎగుమతుల వివరాలను వేరుశనగ నూనె ఉత్పత్తిదారుల రేవు అధికారులకు తెలియజేయాలి.

వేరుశనగనూనెపై ఎగుమతి పన్నును టన్నుకు 100 రూపాయలనుంచి 150 రూపాయలకు తక్షణమే పెంచుకూ భారత ప్రభుత్వం నేరోక ప్రకటన చేసింది

జిల్లాలలో స్వాతంత్ర్యదినోత్సవాలు

తెలంగాణా జిల్లాలలోని అనేక స్థానాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల వార్తలను కొన్నింటిని సూక్ష్మంగా క్రింద పొందుపరుస్తున్నాము -

ఖమ్మంమెట్టు

నగరంలో జిల్లా, నగర యువజన కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యాన ఇరువురిచేత స్వాతంత్ర్య దినోత్సవం మహా వైభవంగా జరుపబడింది బొమ్మకంటి సత్యనారాయణరావు, కె కిషన్‌రావు, జి కేశవరావు, హీరాలాల్ మోరియా మొదలైన నాయకులు స్థానికంగా జరిగిన అనేక సమావేశాల్లో ప్రసంగించారు పతాకావిష్కరణం జరిగిన ప్రదేశాలు, యువజన కాంగ్రెస్ బాలంటీర్లు వందనం జరిపారు. యువజన కాంగ్రెస్‌వారు మధ్యాహ్నానికి రు 550 విలువగల ఖద్దరు అమ్మారు అధికారులు, కాంగ్రెస్‌వారులు ఖద్దరు కొన్నారు సూత్రయజ్ఞం జరుపబడింది. శ్రీ మోరియా అధ్యక్షతన యువజన సమావేశం జరిగింది అందు కొమరగిరి నారాయణరావు, జి కేశవరావు, కె కిషన్‌రావు, కె కృష్ణమూర్తిగార్లు ఉపన్యసించారు

సాయింత్రం వర్గుల రాజులింగేశ్వరమఠ్‌గారి అధ్యక్షతన జరిగిన సభలో హరిజన బాలబాలికలకు పలకలు బలపాలు పంచిపెట్టబడ్డాయి గోవా మృతవీరులపట్ల సానుభూతి తీర్మానం కావింపబడింది. అలియూర్ పేటబాడ్డులో కూడా స్వాతంత్ర్యోత్సవంజరుపబడింది.

సూర్యాపేట

తాలూకా కాంగ్రెసు వతీన గాంధీ పార్కులో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దబిలం రంగారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది 2 వేల మంది పురజనులుపాల్గొన్నారు సాయంత్రం ఉపాధ్యాయులు శ్రీరామదాసు, శ్రీ యాదగిరిరావు శ్రీఅనంతరెడ్డి, శ్రీ లక్ష్మణస్వామిగార్లు శ్రీ గవ్వా అమృతారెడ్డి, శ్రీ జా॥ కర్నగార్లు తదితరులు ఉపన్యసించిరి, శ్రీఎన్ రంగాచారిదళం బుర్రకథ చెప్పింది,

తాలూకాకు చెందిన ఇతర 75 గ్రామాలలోకూడ గ్రామ కాంగ్రెసు కమిటీల పక్షమున రుంధా వందనము గ్రామాల అలంకరణము మొదలగు కార్యక్రమాలు జరుపబడెను

కోదాడ

తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో జి-సి సి అధ్యక్షుడు శ్రీ శంకరగౌడ అలవాటైనవతాకాన్ని ఎగురవేశారు కలెక్టరాఫీసులో అసిస్టెంట్ కలెక్టరు శ్రీ పి ఎస్ శాస్త్రి పతాకోత్సవం జరిపారు. పిల్లలకపుస్తకాలు, మిఠాయిలుపంచిపెట్టబడ్డాయి పాఠశాలలమీద, గృహాలమీద పతాకాలు ఎగురవేయబడ్డాయి

విసునూరు

ఉపాధ్యాయ బృందము విద్యార్థులచేత ప్రభాతభేరి దోరేగింపు జరిగి పోలీసు స్టేషన్ పాఠశాలలవద్ద జండా వందనము జరుపబడినది రాత్రి దీపాలతో భవనాలు అలంకరింపబడెను

వెంపటి

పాఠశాల విద్యార్థులతో ప్రభాతభేరి జరిగెను ఉదయం జండా వందనము జాతీయగీతాలాపన పాఠశాల ఆవరణములో విద్యార్థులకు పురప్రముఖులకు అల్పాహారమిందు జరిగినది.

మధ్యాహ్నము ఆటలపోటీలు జరిగినవి. శాస్త్రిశ్రీవీరపల్లి శంకరాచార్యులగారి అధ్యక్షతన జరిగిన సభలో చిత్రపటధారణ ప్రదర్శనము జరిగినది

శ్రీ జి నారాయణగారు, శ్రీ జి జనార్దనరెడ్డి శ్రీయల్ గోపయ్య, శ్రీ అబ్రహంగార్లు తదితరులుఉపన్యసించిరి. కడుపరి కెలుపొందినవారికి బహుమతులు లాభగబడినవి

తంగళ్ళపల్లి

ఉదయం ప్రభాతభేరి మహోత్సవంగా జరిగింది పాఠశాల ఆవరణలో పతాకారోహణ జర్పబడ్డది పిల్లలకు ఆటలపోటీలు జరుపబడి తీపివస్తువులు పంచబడ్డాయి సమావేశమునకు శ్రీపి నారాయణగారు అధ్యక్షతవహించారు శ్రీ పి బాలకృష్ణారావుగారు జండా రంగులకు వర్ణిస్తూ ఆగస్టు 15 ప్రాముఖ్యాన్ని తెలిపారు శ్రీ జి రాజిరెడ్డి గారు ఒక చక్కని గాంధీ విగ్రహాన్ని పాఠశాలకు బహూకరించిరి

తోటపల్లి

తోటపల్లిలో ప్రజలందరి పక్షాన ఊరేగింపు తీయబడెను శ్రీ బి రాంగోపాల్‌రావుగారిచే జాతీయ పతాకం ఎగురవేయబడెను, శ్రీ బి వెంకటరామారావు (జిల్లా పి-యస్-పి కార్యదర్శి), శ్రీ భగవాన్‌రావు, శ్రీ బి రాములు (తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి)గారలు ఆగస్టు15నుండి గోవా ప్రజల స్వాతంత్ర్య పోరాట ఘట్టములనుగూర్చి తెలుపుచు ఉపన్యసించిరి

ప్రభుత్వ పాఠశాల పక్షమున ప్రభాతభేరి, జండావందనం, ఊరేగింపు సాంస్కృతిక ప్రదర్శనాలు, ఆటల పోటీలు బహుమతుల పంపకం జరుపబడెను.

గట్టుబూరుకూరు, నాగులపల్యాల్లో కూడా స్వాతంత్ర్యోత్సవాలు జరిగెను

కోస్గి

కోస్గి పట్టణ ఎనిమిదవ స్వాతంత్ర్య దినోత్సవము మహావైభవంగా జరుపుకున్నారు స్థానిక అన్ని పాఠశాలల వారు ప్రభాతభేరిజరిపి పాఠశాలలపై పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలపైకూడజండాలుఎగురవేయబడ్డాయి తర్వాత దోరేగింపుతో ప్రజలువచ్చి గవినిదగ్గర బహిరంగసభచేసిరి శ్రీవిఠల్ రావుదేశ్‌పాండే,మరియుక ప్రముఖులు మిర్చిగార్కు పెట్రోమెక్స్ లైటు గ్రామము కొరకై ఇవ్వగలమని కాగ్దానముచేశారు గాంధిచౌక్ నుండి బస్సుస్టేజివరకు 3 ఫర్లాంగుల రోడ్డు వేయుటకు వాగ్దానము చేయబడెను

గంగాపూర్

ఉదయము ప్రభాతభేరి పతాకవందనము జరుపబడినవి పిల్లలకు మిఠాయిపంచబడెను గ్రామ ప్రజలకు అల్పాహారమిందు జరిగెను. తర్వాత ఆటలపోటీలు జరిగినవి గ్రామయువక దళము చిరుతల భజన కార్యక్రమము నిర్వహించిరి విద్యార్థులు విచిత్ర నటనలు, నృత్యములుచేసిరి.

పాలకుర్తి

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాందేవరెడ్డిగారు టి-సి సి కార్యాలయ మైదానములో జాతీయపతాకారోహణము జరిపిరి

తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యాలయములవద్దనిర్ణయించబడిన సమయాలలో జాతీయ పతాకోత్సవములు జరుపబడినవి.

తాలూకాతహశీల్, కార్యాలయం వద్ద శ్రీ టి నారాయణరెడ్డి (తహశీల్దారు)గారి అధ్యక్షతన మరియు వ్యవసాయ కార్యాలయంవద్ద జిలాల్ బుద్ధారుగారి అధ్యక్షతన జెండా పండుగ చేయబడి, పాలు, పండ్లు, మిఠాయిలు పంచిపెట్టబడినవి. ఉన్నత పాఠశాల ఆవరణలో బహిరంగసభ జరిగెను

కిషన్‌నగరం

జాతీయ పతాకమును బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ మాతిక్యరావుగారు ఎగురవేసిరి

తర్వాత గ్రామ సేవకులు శ్రీచందర్ శేఖరరెడ్డిగారు హరిజనులకు అరటి మొక్కలను యింటికొకటి దానం చేసిరి నాటువిధానమును పెంచు విధానమును తెలిపిరి

ఆటలపోటీలు జరిగినవికూడ. స్థానిక ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణ గారిగారు తేనీటిందు చేసిరి. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడినది

జడ్చర్ల

కాంగ్రెసు కమిటీ బాదేపల్లి (జడ్చర్ల)అధ్వర్యమున ఉదయము ప్రభాతభేరి శ్రీతాలూకా ఉపాధ్యక్షులు కొత్త కేశవు గారిచే జండా వందనము జరుపబడినది. సాయంత్రం దోరేగింపు తీయబడినది. శ్రీ గిర్ధారిలాల్ డాగాగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది. శ్రీ హరినారాయణ చౌదరి (గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు) శ్రీడి-వి రత్నం యం, గుండప్ప నవాశివరావు కె వెంకటరెడ్డి తదితరులు ఉపన్యసించిరి

కావేరమ్మపేట

గ్రామ కాంగ్రెస్ కమిటీవారు 15 ఆగస్టున ప్రభాతభేరి జరిపిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జి. కాలయ్యగారిచే జండావందనంజరిగెను సాయింత్రంకొత్త కేశవులు (తాలూకాఉపాధ్యక్షులుగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది

పాల్వంచ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున పాఠశాల శ్రీ కె వి ఆర్ యల్- యస్- కర్ణ హెడ్మాస్టరుగారి అధ్వర్యమున యితర ప్రభుత్వ కార్యాలయములు ఆయా అధికారుల అధ్వర్యమున చక్కగా అలంకరి చబడి ఉదయము ప్రభాతభేరి యనంతరము జాతీయ పతాకారోహణము గావింపబడెను. సాయంకాలము విద్యార్థుల ఆటపోటీలుజరుపబడెను కామ్యూల్ బి పి, అనంతరం శ్రీ హోనమ్‌అలి(జిల్లా కలెక్టర్ కొత్తగూడెం) అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను పలువురు ఉపాధ్యాయులు పురప్రముఖులు ఉపన్యసించిరి

కన్నాల

కన్నాలలోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్యోత్సవం ఉదయం ప్రభాతభేరితో ప్రారంభమైనది

శ్రీ ముకుందారెడ్డిగారు (పంచాయితీకమిటీ ప్రెసిడెంటు) గారి అధ్యక్షతన శ్రీ కె కిష్టయ్య (ప్రధానోపాధ్యాయులు) జండావందనము జరిపిరి సాయంత్రం ఆటలపోటీలు జరుపబడినవి

సదాశివపేట

అధికారుల మరియు పురప్రముఖుల ఆధ్వర్యమున స్వతంత్ర దినోత్సవము వైభవముగా జరుపబడెను ఉదయం ప్రభాతభేరి స్థానిక పాఠశాలలు,ప్రభుత్వేతరకార్యాలయంలు దుకాణములు అలంకరణ, ఉన్నత పాఠశాలలో జండావందనము జరిగెను స్థానిక ప్రభుత్వ డాక్టర్ గారు బడినిమిత్తము కొనిపించిన రేడియో ప్రారంభోత్సవము జరిగెను ఎనిసి యస్.టి పి జి మరియు బాలభటుల జట్టులప్రదర్శనములు విద్యార్థుల చిత్రకళాప్రదర్శనము ఎర్పాటైనవి వివిధ ప్రభుత్వ కార్యాలయములపై జండావందనము జరుపబడెను శిశుప్రదర్శనము|పశుప్రదర్శనము జరిగెను. సాయంత్రం ఆటల పోటీలు జరిగెను ప్రభుత్వ వైద్యశాలా ఆవరణలో అల్పాహారమిందు జరిపబడెను. స్థానిక యస్ ఇ యస్ వారి సహకారముచే విద్యార్థులు వివిధ సాంస్కృతిక కలాపములను ప్రదర్శించిరి

కర్నూలు, తొర్రూరు, రామాపురం, మెదక్, పట్లకొండ, ల్యాదాల్ల,బింతనగట్ల, జిత్తులూరు మున్నగు అనేక గ్రామాలనుండి కూడా భారత స్వాతంత్ర్యదినోత్సవ వార్తలు మూకుచేరినవి ప్రతిచోట బహిరంగసభలు, ఆటల పోటీలూ ప్రముఖులచే జండావందనములు దోరేగింపులు ఉత్సాహంగాజరపబడినవి.

నిజామాబాద్

స్థానిక స్వాతంత్ర్యోత్సవం అపూర్వముగా జరిగింది ఆనాడు సాంఘిక సేవాసంఘవారి తరఫున కాంతేశ్వర దేవాలయములో హరిజన ప్రవేశము జరిగినది తర్వాత విందుజరిగింది కలెక్టరు ఇతర జిల్లాఅధికారులు యీ విందులో పాల్గొన్నారు

వేములవాడ

ఈ గ్రామములో ఆగస్టు 15 ఉత్సవము చాల జయప్రదముగ జరుపబడినది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రభాతభేరి తీసిరి పోలీసు కానా, రేంజ ఆఫీసు జంక్షన్ మరియు పాఠశాలలో జండావందనంజరిగినది గ్రామములో చారిత్రాత్మక పతాకోత్సవము జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె గోపాలరావుగారి ఆధ్వర్యమున జరిగినది

యేదులాబాద్

ప్రాథమిక కేంద్ర పాఠశాల గ్రామ పంచాయితీ శిశుపోషణ కేంద్రముల వద్ద జండావందనములు జరుపబడెను శిశుపోషణశాలయందు స్త్రీలు గాంధీ మహాత్ముని చిత్రానికిపూజనల్పి పాఠశాలవద్ద జండా వందనం పిమ్మట శ్రీ కె నారసింహారెడ్డిగారు ఉపన్యసించిరి తర్వాత దోరేగింపు జరిగెను

కూచనపల్లి

గ్రామ పరిషత్ప్రభత కార్యక్రమము హరిజనవాడ పాఠశాలలు, కాంగ్రెస్ కార్యాలయాల్లో జండావందనము జరిగెను కార్యాలయములన్నీ అలంకరింపబడెను

శ్రీయుతులు ఎం. బాగారెడ్డి యస్ విఠల్‌రెడ్డి, జి రామగౌడు, యల్ కిష్టారెడ్డిగార్లు తర్వాత జరిగిన సభలో ఉపన్యసించిరి

ఇప్పగూడెం

గ్రామములో వివిధ కార్యాలయములు పచ్చతోరణములతో అలంకరింపబడినవి ప్రభాతభేరి జండావందనములు కాంగ్రెసు కార్యాలయము, గ్రామ పంచాయితీ, పాఠశాల, ఆసుపత్రి, మేరసంఘము, వైశ్యసంఘము, చేనేతసంఘములలో చేయబడినవి తదుపరి ఆటల పోటీలు జరిగినవి

సాయంత్రము తేనీటిందు ఇవ్వబడెను, శ్రీ రాఘవాచారిగారి అధ్యక్షతనబహిరంగసమావేశముకూడాజరిగినది

పెంట్లవెల్లి

గ్రామంలో భారత స్వాతంత్ర్య దినోత్సవము గ్రామ పంచాయితీ ఆస్వర్యమున ప్రభాతభేరితో ప్రారంభమైనది వి కాలక్రిష్ణ సర్పంచ్‌గారిచే జండా ఎగురవేయబడినది గోవా విమోచనోత్సవంలో పాల్గొన్న అహింసా సత్యాగ్రహులపై హింసజరుపుతున్న పోర్చుగీసు ప్రభుత్వాన్ని సభలో నలుగురు నిరసించారు సాయంకాలం ఆటలపోటీలు జరుపబడినవి తర్వాత బ్రహ్మాండముగా దోరేగింపు జరుపబడెను

దామెర

జాతీయ పతాకాలు, ముగ్గులు, మామిడాకు తోరణములు, రంగు రంగు కాగితాల అలంకరణచే గ్రామం కళకళలాడెను జాపూజీ గ్రంథాలయములోకి బూరానారాయిణ (కాంగ్రెసు దొరగారు) గారు జాతీయ పతాకము ఎగురవేసి గ్రంథాలయ ప్రారంభోత్సవం కావించిరి ఆయన గ్రామ ప్రజల పుస్తక ఆవశ్యకతను బోధించిరి శ్రీ పింగిలి నాజీవరెడ్డిగారు గ్రంథాలయాలాభములను తెలిపిరి, గ్రామ చావడివద్ద పంచాయితీ నమితి అధ్యక్షులు శ్రీ శాదమాధవరెడ్డిగారు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జండా ఎగురవేసిరి బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టిరి

ఆరెపల్లి, సిద్దాపురం, నాగారం, ముత్తర్లగ్రామములో శ్రీ పింగిలి నంజీవరెడ్డిగారి అధ్వర్యమున స్వాతంత్ర్య దినోత్సవము ప్రభాతభేరి , గ్రామ పాఠశుద్ధ్య కార్యక్రమములతో జరిగినది ప్రధాన స్థలములలో జాతీయ పతాకము ఎగురవేయబడెను

కనకమామిడి

ఉదయం ప్రభాతభేరి జరిగినది విద్యాకమిటీఅధ్యక్షులు శ్రీ కె సత్యనారాయణరెడ్డిగారు జండా ఎగురవేసిరి ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. కొండలరావుగారు ఆగస్టు 15 ప్రాముఖ్యాన్ని గూర్చి ఉపన్యసించిరి గ్రామ పంచాయితీ కార్యాలయంపై కూడా జండా ఎగురవేయబడెను ఉదయం లాల్ ఖిల్లా పతాకారోహణవార్తలు ప్రభుత్వంవారొసగిన రేడియోద్వారా ప్రజలు విన్నారు (ఎన్ చేరియాడుడు)

ఆలోచించండి ఒక క్షణకాలము.

ఒక ఆపదవల్ల మీకు యిష్టమైతే అదృష్టము వల్ల అని చెప్పండి— మీ చిన్ని బిడ్డను ప్రపంచములో దిక్కులేకుండా వదలినామని.

మీకు ఏదిఇష్టము ఒక ప్రజాసంస్థ అ మెను పెంచుటా? లేక బంధువులు అ దుకొనుటా?	లేక మీ గృహము లోనే నివసించి మీరు కోరినప్రకారము పెరుగుటయా?	రెండవ పక్షమైన ఇప్పుడే తేల్చండి బాంబే మ్యూచుయల్‌ఏజంటు నడిగితే చెపుతాడు

ది బాంబె మ్యూచుయల్ లైఫ్ ఎస్యూరెన్సు సొసైటి లిమిటెడ్

బాంబె మ్యూచుయల్ భవనము, దాదాభాయ్ నౌరోజీరోడ్, బాంబె 1

EVERY POLICYHOLDER A SHAREHOLDER

ప్రతి పాలసీదారు ఒక షేరు హోల్డరే,

బ్రాంచి ఆఫీసు - 165 సుల్తాన్‌బజార్, హైద్రాబాదు-(ద)

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

పాతివ్రత్యమహిమ— స్త్రీ తన వివాహసమయమున చేసిన ప్రతిజ్ఞ.

శారద ప్రొడక్షన్స్ వారి

“ ఊంచిహవేలి ”

తా॥ నిరూపరాయ్, కరణదివాన్, లలితాపవార్, భగవాన్, యశోదరకట్టు,

నిర్మాతదర్శకులు, ధీరుభాయ్‌దేశాయ్.

రాయల్ హైద్రాబాద్. నేటిరాత్రి “లగన్”

కృష్ణ హైద్రాబాద్. నేటిరాత్రి, “చాందినిచౌక్”

మనోహర్ సికింద్రాబాద్.

నిరక్షచిత్రాలు

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టర్ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. వీరు అన్నిరకముల బలహీనతలు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్థలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట స్త్రీవ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు ఉ॥ 8 గం॥ 1 వరకు. సా॥ 4గం॥ 9 గం॥వరకు.

కుల్‌దీప్ మెడికల్ హాల్

రాంపల్లిచమన్ నయాద్యఖ్యాంగా ఎదుట హైద్రాబాద్.

4 వ సంయుక్త వారము.

అద్భుత ఘట్టములు, గొప్ప సాహసకృత్యములు సంగీతము, నృత్యములతో నిండిన చిత్రము.

ఫిలిమ్‌స్థాన్ లిమిటెడ్ వారి

“ ముసీంజీ ”

తా॥ నళిని జయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్, అమిత, యస్. యం పూరి.

దర్శకత్వము సుబోధ్ ముఖర్జీ.

అశోక్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

Trupix

నేటి రాత్రి నేటి రాత్రి

అరుణ ఫిలిమ్స్ వారి

సంగీత, నృత్యములతో నిండిన చిత్రము.

“ అంతా - ఇంతే ”

(తెలుగు)

తారాగణం శివాజీగణేశన్, లలిత, పద్మిని, రాగిణి, బాలయ్య మొదలగు వారు.

అజంతా టాకీస్

సికింద్రాబాదు.

చమ్రియా రిలీజ్,

రేడియో

హైద్రాబాదు

శనివారం, ఆగస్టు 20

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6.50 *సుప్రభాత్ (రికా) 6-55 కార్యక్రమవివరణ, 7.00 తెలుగు వార్తలు, 7.15 గాత్రసంగీతం 7.45 కైలాష్ నాథ్ జైస్వాల్ గీత్, 8.00 ఆంగ్ల వార్తలు, 8.15 హిందీ వార్తలు, 8.30 కన్‌హయ్యాలాల్ భజన్, గీత్, 8.45 కైలాసనాథ్ జైస్వాల్ భజన్, గీత్, 9.00 *ప్రసార సమాప్తి.

మ॥ 12.30 మూర్ సింగార్ (రికా), 12.50 మధుర వార్తలు, 1.00 కె.ఎల్ గోదాబరి, 1.30 నాదస్వరం (రికా), 1.50 తెలుగు వార్తలు, 2.00 *ప్రసారసమాప్తి.

సా॥ 5.30 *గీతావళి బి.వి.శాస్త్రి 5.45 ఆర్ జానకీదేవి భావళి, 6.00 కన్నడ కార్యక్రమము, 6.30 భావగీతాలు (రికా), 6.40 స్థానిక వార్తలు, 6.45 గ్రామసీమ అష్టపదులు: ఆర్. జానకీదేవి, 7.00 తెలుగు వార్తలు, 7-15 గ్రామసీమ సహకారముద్వారా భారీ అభివృద్ధి కార్యక్రమము (వ్యవసాయము, వ్యవసాయదారులకుండే యీ వారపు లేఖ విశేషాలు), 7.45 తెలుగు వార్తలు, 8.00 ఆంగ్ల వ్యవసాయము, 8-15 కన్‌హయ్యాలాల్: భజన్, 8.30 కైలాసనాథ్ జైస్వాల్ భజన్, గీత్, 8.40 కన్‌హయ్యాలాల్ గీత్, భజన్, 9.00 ఆంగ్ల వార్తలు, 9-15 తెలుగు వార్తలు, 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) శ్రీమతి యమునాదేవి గాయకురాలు, హంగల్, 11-00 *ప్రసార సమాప్తి.

స్వాతంత్ర్య దినోత్సవాలు

(3వ పేజీ తరువాయి)

మంథెన

(వ భుత్వోద్యోగ్యాలయాలలోను, కాంగ్రెసు మరియు మునిసిపల్ కార్యాలయాలలోను జండావందనము జరిగినది ఆస్పత్రి) వ్రత్యేకంగా అలంకరించబడినది ఉన్నతపాఠశాలలో జండా వందనానంతరం శ్రీ గంగా రాజేశ్వర రావుగారి అధ్యక్షతన బహిరంగసభ సమావేశము జరిగింది (ఫ్రెండ్స్ క్లబ్బు ఆధ్వర్యాన జరిగిన ఆటలపోటీల బహుమతులను మున్సిఫ్ మెజిస్ట్రేట్ గారు వందిరి శ్రీ రంగయ్య నాయుడుగారు ఉపాధ్యాయుల క్లబ్బు ప్రారంభోత్సవము గావించిరి

నందిగామ

మధ్యాహ్నం బోర్డు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఎన్ వెంకటరెడ్డిగారి అధ్యక్షతనపాఠశాలవరంలో జాతీయ జండా వందనం జరిగింది

జాతీయవిస్తరణ బ్లాకు ఆధ్వర్యము న గ్రామసేవకులు శ్రీ చంద్రశేఖర రెడ్డిగారి నాయకత్వమున స్థానిక కాంగ్రెస్ వర్తకులు యువజనులు తదితర వ్యక్తులు సేవకులతో అటి పెక్కులు, మిరాజుతీసుకొని నందిగామ గ్రామము చేరి శ్రీ మాణిక్యరావుగారు (ఎడిటర్) అధ్యక్షతన బహిరంగసభ జరిపిరి

శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు అరటి మొక్కలను హరిజనులకు మందిరి రెడ్డి పాఠశాలవిద్యార్థి శ్రీ బుచ్చియ్య (13) ఆగస్టు 15 న గూట్ల ముచ్చటగా జీవన్యసించెను

డోకూరు

స్థానిక గ్రామపంచాయతీ వద్ద జరుగు ఆధ్వర్యమున శ్రీ కె రంగాచార్య (సహాయ ఉపాధ్యాయులు) అధ్యక్షతన ఆగస్టు 15 ఉత్సవము త్రివర్ణపతాకోత్సవము జరిగెను శ్రీ బి.వి. వెంకటరెడ్డి (నమూనా అధ్యక్షులు) అధ్యక్షతన పతాకోత్సవము జరిగెను శ్రీ వర్ధన్ పరనాలయ (ప్రారంభోత్సవము జరుపబడెను పతనాలయ నిర్వాహణకు గాను, సూరు రూపాయలు ప్రోత్సహింపబడినవి సా॥ బహిరంగసభ జరపబడెను

ఇస్మాయిల్ ఖాన్‌పేట

ఉదయము ప్రభాతభేరి జాతీయ వందనము ఆటలపోటీలు జరిగెను సాయంత్రము బహిరంగసభ జరిగెను విద్యార్థులు అవధానము, పాటలు, నాటకం బురకథ, సంభాషణల పోటీలు జరిగెను ఉపాధ్యాయులు గ్రామపెద్దలు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యమును వివరించగా ఉపన్యసించిరి తర్వాత విద్యార్థులకు బహుమతులు పంచబడెను

కొల్లాపురం

ఉదయం జండా వందనం జరుపబడెను గాంధీ స్మారక గ్రంథాలయ వార్షికోత్సవ సందర్భమున ఆటలపోటీలు జరుపబడెను సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి డా॥ బద్దెగౌడ వారి వ్యాసము ఉపన్యాసము పాటలు కంబహిరంగసభలో జరిగినవి గోవా స్వాతంత్ర్యోద్యమము పాటలు పాడుట ధూపతిని తెలుపుటకు తీర్మానంబడినవి

రాత్రి, 'బాల మిత్ర సంఘము' వారిచే కళాలయం మరియు అతి ఎకాంకిక ప్రదర్శనము 'గోవాకథ' అను బురకథ కార్యక్రమము జరిగెను

గ్రామ వార్తలు

గురునగర్ బాలుర వసతి గృహం

గురునగర్ ఆగస్టు 16

జూలై 12 వ తేదీన ఖమ్మంజిల్లా మధిర తాలూకా గురునగర్ లో శ్రీ జలగం వెంకటరావుగారి అధ్యక్షతన ధర్మాన్న ప్రబోధకుల బాలయోగిగారిచే స్థాపించబడి హైద్రాబాద్ స్టేటు వ్యవసాయశాఖామాత్యులు గౌ॥ శ్రీ డాక్టర్ చెన్నారెడ్డిగారిచే ప్రారంభోత్సవము జరిపించిబడుచున్న గురునగర్ వెనుకబడిన జాతుల బాలుర వసతి గృహము దిగ్విజయముగా నడుపబడుచున్నది ఇంకా చుట్టుపట్ల విద్యార్థులకు మాత్రమే ప్రవేశించుటకు వీలున్నది గరవయగాన దరఖాస్తు చేయగలరు బీదవిద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అని శ్రీ బొమ్మకంటి వెంకటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు

పూరకోట ఉన్నత పాఠశాల యెన్నికలు

మానకొండూరు, ఆగస్టు 14

పూరకోట ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థిక యెన్నికలలో క్రింద పేర్కొనబడినవారు ఎన్నుకొనబడిరి

అధ్యక్షులు శ్రీ ఖలీల్ రహ్మాన్ (వ్యవసాయోపాధ్యాయులు) ఉపాధ్యక్షులు శ్రీ సుప్రభాతరెడ్డి కార్యదర్శి శ్రీ యం వెంకటయ్య సహాయ కార్యదర్శి శ్రీ యం రాజారాం, స్పీకర్ శ్రీ యస్ దామోదర్ రెడ్డి ఇట్లుగా యీ సంవత్సరము విద్యార్థులందరులని కొన్ని ముఖ్యమైన చట్టములు తయారు చేసిరి

వాణిజ్య వ్యాపారములు

గుర్జాబు భయ్యా గారి వెంకటేశ్వర కమీషన్ ఏజంట్

(కల్దారుల్లు)

హైద్రాబాద్ 18.8.1955

190 శేర్ల పల్లా ఒక్కంటికి

పసుపు	190 0-0 220 0 0
పెసుళ్ళు	26 -0 27 8 0
దొడ్డుబియ్యం	39 0 0 41 0 0
నెంబర్లు	41 8 0 43-0 0
సాంబర్లు	48 0-0 51 0 0
సూకలు	25 0 0 29 8 0
గొట్టిబియ్యం	33 0 0 34 0 0
కందులు పెద్దవి	35 0 0 37-11 0
కందులు చిన్నవి	32-8 0 33 0 0
మినుములు	35 0 0 37 0-0
లంకలు	25 12 0 2 2 0
పెసలు	25 0 0 28 8 0
ఉలవలు	19 8 0 20 0 0
బెల్లం	27 0 0 31 0 0
తెల్లజొన్నలు	23 0 0 25 0 0
మిరపకాయలు	100 0 0 133 0 0
ఉల్లిగడ్డ కొత్తది	13 0 0 17 8 0
చింతపండు	25 0 0 29-8 0
పసుపులు	29 4-[illegible]
తెల్లవవ్వులు	60 0-0 75 0-
ఇలాచిపుకులు చిన్నది (నం 13)	10 8 0
బోధనశక్తి (నం 1 కి)	58 [illegible]
ఆముదాలు	31 3 0
పెద్దకరదినవ్వు	45 8 0 46 0 0
చిన్నకరదినవ్వు	43 0 0
శనగపప్పు	36 0 0 38 0 0
పెసరపప్పు	41 0 0 43 0 0
మినుపపప్పు	55-0 0 57-0-0
లంకపిండి	33 0 0 34 0-0
యిప్పపువులు	41 0-0

16 శేర్ల కుడుపు

ధనియాలు	10 8 0 12 0 0
జీలకర్ర	6 8 0 7-0-0

12 శేర్ల కుడుపు

ఆల్లం	6 0 0
యెల్లిగడ్డ	2 0-0 3 12 0
పసుపుకొమ్ము	11 8 0

40 శేర్ల కుడుపు

నెయ్యి	100 0 0 115 0 0

ఈ ప్రకారము ఈ రోజు అమ్మిన ధరలు వ్రాయించినాము గిట్టినవారు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును

వెండి బంగారు ధరలు

నమూద్రాల రాఘవులుగారి చంద్రయ్యగారి దుకాణం సిద్దంబరుబజారు- హైద్రాబాద్ టెలిఫోన్ నెం 4990

హైద్రాబాద్, ఆగస్టు 18

బంగారము (మూస)	1 తు॥	93 12 0
ఆభరణ-	1 తు॥	91-4 0
నగరపు-		61-4 0
వెండి-	100 తు॥కు	160 0 0
చిల్లర	1 తు॥	1 10-0



నేటి రాత్రి నేటి రాత్రి

సంగీతము, కథ, విచిత్రములతో నిండిన అద్భుత చిత్రము

నృత్యములు వహీదారహమాన్ రోజులుమారాయి

విరల్ ప్రొడక్షన్స్ వారి

'కన్యాదానం'

(తెలుగు)



తా॥ కాంతారావు, సి యస్ ఆర్, రాజనాల, దొరస్వామి, జానకి, బాలసరస్వతి, రమాదేవి, చంద్రకళ, హేమలత

సాగర్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు 2-30, 6-0, 9-30 గం॥

మార్కండేయ

పరంగర్

పిక్చర్స్ రిలీజ్,

[Trupix]

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

ప్రేమాభిమానముల పరిణామములను చిత్రించుతూ

వర్తమానకాలపు అధికారమునై చిహ్నపూర్వకమైన ప్రతిబింబమును ప్రదర్శింపజేయుగాథ

బిమల్ రాయ్ సమర్పించు

'అమానత్'

తా॥ భారత్ భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్, అచల, ఆశామాథుర్, కన్నియలాల్

పాలెస్ హైద్రాబాదు

కమల్ హైద్రాబాదు

[Trupix] శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్

సంఘవరకట్నముల పద్ధతిని చిత్రించబడిన మహత్తర చిత్రము

వినోదా వారి

'కన్యాశుల్కమ్'

తా॥ సావిత్రి, యస్ వి రంగారావు, టి రామారావు, యస్ జానకి, సి యస్ ఆర్

త్వరలో మీ అభిమాన థియేటరుల యందు విడుదల కానున్నది.

[Cima] ఛాయా రిలీజ్

8 వ సంయుక్త వారము

కృష్ణా పిక్చర్స్ వారి

"విజయ గౌరి"

(తెలుగు)

తారలు యన్ టి రామారావు, రేలంగి, గుమ్మడి, లలిత, పద్మిని, రాగిణి

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాద్

ఆట సమయములు 2-30, 6-0, 9-30 గం॥

ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

సంగీతము, సాంఘిక నృత్యములతో నిండిన

మహత్తర చిత్రము

మినర్వా మూవిటోన్ సమర్పణ

కుందన్

తా॥ సొరాబ్ మోడి, నిమ్మి, సునిల్ దత్ ఉల్లాస్, రూప్‌మాల, ఓ ప్రకాష్

నిర్మాత దర్శకుడు సొరాబ్ మోడి.

సంగీతము గులాంమహమ్మద్.

ఒకే పర్యాయము

జామ్‌ఆంధ్ మహల్

హైద్రాబాద్.

ప్యారడైజ్

సికింద్రాబాద్.

సికింద్రాబాద్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్

Trupix.

Edited Printed and Published by N Narotham Reddy M A, at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.